www.mudranews.in

# ముద్ర

హైదరాబాద్
మంగళవారం, 27.01.2026

@mudranews mudratv

సంపుటి:13
సంచిక: 100
పేజీలు: 12
వెల: రూ. 5

Published From: Hyderabad Amaravathi Vijayawada

## ఇదో విచిత్రమైన ముద్ర

ప్రపంచంలో ఒకటే దేశం.. భూటాన్ లో ఒక్క ట్రాఫిక్ లైట్ కూడా లేదు!అక్కడ ట్రాఫిక్ ను పోలీస్ అధికారులు స్వయంగా నియంత్రిస్తారు. ఇది భూటాన్ యొక్క ప్రత్యేకమైన సరళత, సమన్వయానికి నిదర్శనం.





# రెపరెపలాడిన కీర్తి పతాక

## ఆయుధ సామర్థ్యాన్ని చాటి చెప్పిన కవాతు

**ముద్ర, ఢిల్లీ:** దేశవ్యాప్తంగా రిపబ్లిక్‌డే వేడుకలు వైభవంగా జరిగాయి. ఢిల్లీ వీధుల్లో భారతీయ కీర్తి పతాక రెపరెపలాడింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఫ్లైట్ లెఫ్టినెంట్ అక్షితా ధంఖర్ జెండాను వందనం చేయించారు. ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతితోపాటు ఫ్లైట్ లెఫ్టినెంట్ అక్షితా ధంఖర్ పాల్గొన్నారు. ఈ సంవత్సరం కవాతును మరింత ప్రత్యేకమైందిగా మార్చింది. వందేమాతరం థీమ్‌తో నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ పాల్గొన్నారు. వారితో కలిసి ముర్ము తరలి వచ్చారు. వారికి త్రివిధ దళాలు ప్రత్యేకంగా ఆహ్వానం పలికాయి.

కవాతుకు గౌరవ వందనం చేసిన రాష్ట్రపతి

ప్రెసిడెన్షియల్ పరేడ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గౌరవ వందనం సమర్పించింది. ఈ పరేడ్ కు ఢిల్లీ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ జనరల్ భావ్నీష్ కుమార్ నాయకత్వం వహించారు. ఢిల్లీ ఏరియా ప్రధాన కార్యాలయానికి చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ నవరాజ్ ధిల్లాన్ పరేడ్ కు సెకండ్–ఇన్–కమాండ్‌గా ఉన్నారు.

తొలిసారిగా పోరాట కవాతు

న్యూఢిల్లీలోని లైన్ ఆఫ్ డ్యూటీ వద్ద జరిగే ఉత్సవ కవాతులో కొత్త రాకెట్ లాంచర్ వ్యవస్థ, సూర్యస్త్ర, ఇటీవల

మిగతా 02లో



## తెలంగాణ రైజింగ్..

# హైదరాబాద్ బ్రాండ్

### గణతంత్ర వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

- రాష్ట్రంలో మూడు ఎకనమిక్ జోన్లు
- కోటి కుటుంబాలకు సన్న బియ్యం
- సన్న వడ్లకు బోనస్.. ధాన్యం కొనుగోళ్లలో రికార్డు
- 62 వేల మందికి ఉద్యోగాలు

02

## రాజకీయ రింగ్ మాస్టర్

### ఎవరీ సృజన్ రెడ్డి?



- గులాబీ తోటలో 'కీ' ప్లేయర్.. హస్తం గూటిలో 'పవర్' ఫుల్!
- అటు మామ.. ఇటు బావ.. రెండు ప్రభుత్వాల్లోనూ ఆయనే 'రాజ'మార్గం!
- కౌన్ బనేగా సృజన్ రెడ్డి
- రాష్ట్ర రాజకీయాల్లో వివాదాలన్నీ ఆయన చుట్టే
- ఆనాటి బీఆర్ఎస్ హయాంలోనూ కీలక వ్యక్తే
- ఇప్పుడు కాంగ్రెస్ లో కూడా ఆయనదే హల్ చల్
- లిక్కర్ స్కాంలో కూడా నిందితుడు
- బీఆర్ఎస్ ఎందుకు విమర్శలు చేస్తోంది..?

10

తెలంగాణ రాజకీయాల్లో అధికారాలు మారినా ప్రభావం మాత్రం మారని పేరు సృజన్ రెడ్డి. బీఆర్ఎస్ హయాంలో కీలక పాత్ర, కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే హవా కొనసాగుతుండటమే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం. బంధుత్వాలు, వ్యాపారాలు, వివాదాలు కలిసిన ఈ 'రింగ్ మాస్టర్' కథ రాష్ట్ర పాలిటిక్స్‌లో కొత్త ఉత్కంఠను రేపుతోంది.

## పట్టణ పేదలకు 72 గజాల స్థలం

- హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి
- అధికారులు ప్రభుత్వ స్థలాలు గుర్తించాలి

ముద్ర, మహబూబాబాద్

03



## కాంగ్రెస్‌తో పొత్తుపై నిర్ణయం తీసుకోలేదు

- టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం
- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది

03



## గబ్బర్ సింగ్.. సింగ్ అయిపోయాడు



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మహారాష్ట్రలో పర్యటించారు. సీఎం దేవేంద్ర పడ్నవిస్ తో కలిసి.. నాందేడ్ లోని గురుద్వారా కి వెళ్లారు. సిక్కుల 10వ మత గురువు గురు గోవింద్ సింగ్ సాయిబాబా సమాధి మందిరాన్ని దర్శించుకున్నారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన గురుద్వారా హుజూర్ సహిబాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. గురుద్వారా ప్రముఖుల చేతుల మీదుగా పవన్ కళ్యాణ్ కు సంప్రదాయ సిగ్గు తలపాగాను ధరించారు. పవన్ కళ్యాణ్ సాదర్ ను సమర్పించి నమస్కరించారు. పవన్ కళ్యాణ్ సింగ్ గెటప్ లో కనిపించేసరికి అభిమానులు ఫిదా అయ్యారు. సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ చేశారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాలి

### రిపబ్లిక్ డే సందర్భంగా కేటీఆర్



- తెలంగాణ భవన్ లో జెండా ఆవిష్కరణ
- హెచ్ సీయూ విద్యార్థులతో రాజ్యాంగ పరిరక్షణ నాటకం
- రాజ్యాంగ విలువలపై రేవంత్ సర్కారు దాడి
- రాష్ట్రంలో రాక్షస పాలన కేటీఆర్

09

## పాకిస్తాన్ భయపడింది..

- బంగ్లాదేశ్ లా ఝలక్ ఇద్దామని వెనకడుగు..
- టీ20 ప్రపంచ కప్ కు జట్టు ప్రకటనతో పీచేముడ్

11



## ఎక్సైజ్ పోలీసులకు త్వరలోనే ఆయుధాలు: జూపల్లి

- ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను సహించం
- గంజాయి స్మగ్లర్లను ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ఎదుర్కొంది
- సౌమ్య కుటుంబానికి అండగా ఉంటాం



10



ఇదీ ఏఐ ముద్ర

భారతదేశంలో ఉప్పొంగిన దేశభక్తి.. ఊరువాడ జాతీయ పతాకానికి సెల్యూట్

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
27.01.2026 మంగళవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews





**సినీ చరిత్రలో టాప్ 1 చిత్రం : ద గాడ్ ఫాదర్**

మాఫియా ప్రపంచాన్ని కళాత్మకంగా చూపించిన అమర చిత్రం. కథనం, నటన, సంగీతం.. అన్నీ కాలాతీతం.

# తెలంగాణ రైజింగ్.. హైదరాబాద్ బ్రాండ్

- రాష్ట్రంలో మూడు ఎకనమిక్ జోన్లు
- కోటి కుటుంబాలకు సన్న బియ్యం
- సన్న వడ్లకు బోనస్.. ధాన్యం కొనుగోళ్లలో రికార్డు
- 62 వేల మందికి ఉద్యోగాలు
- గణతంత్ర వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ







**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని, ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో 77వ గణతంత్ర దినోత్సవం అట్టహాసంగా జరిగింది. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మార్చ్‌ఫాస్ట్, శకటాల ప్రదర్శన, కళారూపాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రసంగించిన గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదు... మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, వైవిధ్యంలో ఐక్యతను సాధించాలనే గురుతర బాధ్యతను గుర్తు చేసే పవిత్ర దినం అంటూ అభివర్ణించారు. ఇది భారత ఆత్మను ప్రతిబింబించే జాతీయ పండుగని కొనియాడారు. "మన రాజ్యాంగ నిర్మాణానికి ప్రజాస్వామ్యమే పునాది. ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజల ద్వారా పాలనను అందించడానికి ఇది మార్గ నిర్దేశం చేస్తుంది. ఈ పవిత్ర దినాన... న్యాయం, సమానత్వం, సోదరభావం వంటి విలువలను మరింత పరిరక్షించడానికి పునరంకితమవుతూ ముందుకు సాగాలి. ఇవే ఒక బలమైన దేశానికి మూల స్థంభాలు." అని పిలుపునిచ్చారు.

**గణనీయ విజయాలు సాధించాం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండేళ్ల క్రితం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గణనీయమైన విజయాలను సాధించి ప్రజల విశ్వాసాన్ని, ప్రశంసలను సంపాదించిందని, రెండు సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' అనే దార్శనిక పత్రాన్ని ఆవిష్కరించిందని, దీని ద్వారా ప్రభుత్వం సమగ్ర, సమానమైన, సుస్థిర అభివృద్ధికి రోడ్‌మ్యాప్‌ను ప్రకటించిందని వెల్లడించారు.

'వికసిత్ భారత్' ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంటే తెలంగాణ రాష్ట్రం కూడా 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న టార్గెట్ పెట్టుకున్నట్టు గవర్నర్ వెల్లడించారు. దీని కోసం గత డిసెంబరులో జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచ ప్రతినిధుల మధ్య తెలంగాణ రైజింగ్ 2047 దార్శనిక పత్రాన్ని ఆవిష్కరించామని తెలిపారు.

**మూడు ప్రాంతాల వారీగా అభివృద్ధి**

రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా అభివృద్ధి సాధించాలని ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజల ముందు ఉంచారు. అందులో మొదటిది కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పేరుతో హైదరాబాద్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, కాలుష్యాన్ని తగ్గిస్తూ ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాల్సి ఉంటుందని అన్నారు. రెండోది పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ పేరుతో ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని తయారీ రంగానికి కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. రూరల్ అగ్రికల్చర్ రీజినల్ ఎకానమీ పేరుతో రీజినల్ రింగ్ రోడ్‌కు బయట ఉన్న రాష్ట్రంలోని ఇతర గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం, హరిత ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టబోతున్నారు. ఈ దార్శనిక పత్రంలోని లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం నిర్మాణాత్మక చర్యలు చేపట్టడంపై దృష్టి పెట్టిందని, ఈ విధానం ద్వారా రాష్ట్రంలో సమతుల్య, సమానమైన, సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోందన్నారు.

**మౌలిక సదుపాయాలు, భవిష్యత్తు ప్రణాళికలు**

తెలంగాణ రైజింగ్-2047 ప్రణాళిక ద్వారా గాంధీ సరోవర్ ప్రాజెక్టు(బాపూఘాట్), గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, డ్రై పోర్టులు, రెండో దశ మెట్రో రైలు, ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ల మధ్య రేడియల్ రోడ్లు, వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు, హైదరాబాద్-నాగపూర్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-విజయవాడ పారిశ్రామిక కారిడార్లను నిర్మించనున్నట్టు గవర్నర్ తన ప్రసంగంలో వెల్లడించారు. ఇవన్నీ 2047 నాటికి తెలంగాణను దేశ పురోగతిలో కీలక పాత్రధారిగా నిలబెడతాయని ఆకాంక్షించారు.

**సంస్కృతి, సంప్రదాయాలు, సంక్షేమం**

తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని కూడా గవర్నర్ తెలిపారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవాన్ని జరుపుకొంటూ, 2025లో జిల్లా కలెక్టరేట్‌లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టించామని వెల్లడించారు. అందెశ్రీ రచించిన "జయ జయ హే తెలంగాణ"ను రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించామన్నారు. గిరిజన గ్రామమైన మేడారంలో రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా కేబినెట్ సమావేశాన్ని నిర్వహించి, సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు శాశ్వత మౌలిక వసతుల కోసం రూ.251 కోట్లను మంజూరు చేశామన్నారు.

**రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం**

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గవర్నర్ వెల్లడించారు. "వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తోంది. రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేసి రూ.20,617 కోట్ల వ్యయంతో సుమారు 26 లక్షల మంది రైతులకు లబ్ధి చేశాం. రైతు భరోసా పథకం కింద ఎకరాకు సంవత్సరానికి అందించే సహాయాన్ని గత సంవత్సరం రూ.10,000 నుంచి రూ.12,000కు పెంచి సాగు పెట్టుబడిని అందిస్తోంది. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. సన్న ధాన్యంపై క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా అందిస్తోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 14.24 లక్షల మంది రైతుల నుంచి సుమారు 72 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశాం. ఇప్పటివరకు రూ.17,079.50 కోట్లు చెల్లించాం. అదనంగా రూ.1,453 కోట్లను బోనస్ సబ్సిడీ అందించాం. ఈ విధానాలతో తెలంగాణ దేశంలోనే వరి ఉత్పత్తిలో అగ్ర స్థానంలో నిలిచింది. ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తూ అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఉనికి చాటింది. రైతుల ఆర్థికాభివృద్ధికి స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతలు, మట్టిసార నిర్వహణ, సేంద్రీయ వ్యవసాయం, సంక్షేమ పథకాల సమర్థ అమలు లక్ష్యంగా ఫార్మర్ కమిషన్‌ను తొలిసారిగా ఏర్పాటు చేసింది. దీని ద్వారా ఉత్పాదకత పెరిగి, రుణ బాధలు తగ్గనున్నాయి." అని గవర్నర్ వెల్లడించారు. సమస్యలతో నిండిన ధరణి పోర్టల్ స్థానంలో రైతులకు అనుకూలమైన భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. దీని ద్వారా దీర్ఘకాలిక భూవివాదాలకు పరిష్కారం లభించినట్టు వెల్లడించారు.



**62 వేల ఉద్యోగాలు**

చాలా కాలం తర్వాత టీఎస్‌పీఎస్సీ ద్వారా గ్రూప్ I, II, III, IV నియామకాలు పూర్తి అయినట్టు గవర్నర్ వెల్లడించారు. ఇప్పటివరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 62,749 ఉద్యోగాలు కల్పించినట్టు వివరించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ప్రారంభించారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 1,22,337 మంది నమోదు కాగా, 1,892 వివిధ కంపెనీల యజమానులు ఇందులో చేరినట్టు తెలిపారు. యువతకు ఉపాధి నైపుణ్యాన్ని అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడమే కాకుండా పాఠశాల, ఉన్నత విద్య రంగాల్లో కీలక సంస్కరణలు చేపట్టామన్నారు. ఫ్యూచర్ సిటీలో సమగ్ర క్రీడా కేంద్రంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. "ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రైవేట్ సంస్థలతో పోటీ పడేలా చర్యలు చేపట్టింది. సమర్థమైన విద్యా విధానాల రూపకల్పన కోసం ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు చేసింది. మెస్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచింది. 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. పోలీస్ సిబ్బంది పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభించిందన్నారు.

కాగా, శాసన సభ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ పాల్గొన్నారు. అనంతరం శాసన మండలి ప్రాంణంలో కూడా ఛైర్మన్ గుత్తా జాతీయ జెండాను ఎగరేశారు. ఈ వేడుకలో ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



# రెపరెపలాడిన భారతీయ కీర్తి పతాక

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ పాల్గొన్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జరుపుకుంటున్న ఈ గణతంత్ర దినోత్సవంలో సాంప్రదాయ ఉత్సవ కవాతుకు బదులుగా పోరాట కవాతు ఏర్పాటు చేశారు. జనవరి 26న, సాయుధ దళాల మూడు శాఖల నుంచి మార్చింగ్ బృందాలు సాంప్రదాయ సామాగ్రికి బదులుగా పోరాట రూపాల్లో ప్రదర్శనలు చేశాయి. భైరవ్ బెటాలియన్ నుంచి సైనికులు, వివిధ స్కౌట్‌లు, ట్యాంకులు, ఫిరంగి, రాకెట్లు, క్షిపణులను యుద్ధభూమిలో ఉన్నట్లుగా మోహరించి ప్రదర్శించారు. కవాతులో పాల్గొనే సైన్యం అశ్విక దళం కూడా మొదటిసారిగా పోరాట యూనిఫామ్‌లలో కనిపించింది. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సైన్యం మార్చింగ్ బృందాలు డ్రోన్ యుద్ధం, వైమానిక రక్షణ క్షిపణులు వంటి ఆయుధాలు కూడా కవాతులో భాగమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా నిర్వహించిన ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంప్రదాయ కవాతుకు బదులుగా పోరాట కవాతును నిర్వహిస్తూ భారత సాయుధ దళాల శక్తిసామర్థ్యాలను ప్రదర్శించారు. భైరవ్ లైట్ కమాండో బెటాలియన్‌తో పాటు మూడు దళాల నుంచి మార్చింగ్ బృందాలు యుద్ధ రూపాల్లో పాల్గొన్నాయి. ట్యాంకులు, ఫిరంగులు, రాకెట్లు, క్షిపణులు యుద్ధభూమి వాతావరణాన్ని తలపించేలా మోహరించారు. ఫ్లైపాస్ట్‌లో ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన రాఫెల్, సుఖోయ్, మిగ్29, జాగ్వార్ యుద్ధ విమానాలు స్పియర్‌హెడ్ ఫార్మేషన్‌లో దూసుకెళ్లి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ ఫ్లైపాస్ట్ రెండు దశల్లో నిర్వహించగా, సిందూర్ ఫార్మేషన్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కవాతులో బ్రహ్మోస్, ఆకాశ్, MRSAM క్షిపణి వ్యవస్థలు, ధనుష్ హోవిట్జర్లు, అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్స్‌తో పాటు కొత్త యూనివర్సల్ రాకెట్ లాంచర్ 'సూర్యాస్త్ర'ను ప్రదర్శించారు. సుమారు 6,000 మందికిపైగా రక్షణ సిబ్బంది ఈ కవాతులో పాల్గొన్నారు. అగ్నివీర్లను తొలిసారిగా వైమానిక దళ బ్యాండ్‌లో చేర్చడం, మహిళా అగ్నివీర్ల భాగస్వామ్యం ప్రత్యేకతగా నిలిచింది. డ్రోన్లు, కౌంటర్‌డ్రోన్లు, ఆర్మీ కుక్కలు, డేగలు, జాన్స్‌కార్ పోనీలు, బాక్ట్రియన్ ఒంటెలు కూడా ఈ వేడుకలో భాగమై, భారత సైన్యం ఆధునికతతో పాటు సంప్రదాయ బలాన్ని చాటాయి.



ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో మోడీ సమక్షంలో కూచిపూడి ప్రదర్శన చేసిన వరంగల్ ఎన్.సీ.ఎన్ బృందం

# మోడీ సమక్షంలో వరంగల్ బృందం అద్భుత ప్రదర్శన

ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి మోడి గారు, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారి సమక్షంలో తెలంగాణ రాష్ట్రం నుండి వరంగల్ జిల్లాకు చెందిన కూచిపూడి నృత్య ఉళారిని కుమారి అప్పం చందన బృందం పాల్గొని అద్భుత ప్రదర్శన ఇచ్చింది. ఎన్.సీఎన్ కళాక్షేత్రం గురువు కొంతం వెంకటేశ్వర్లు గారి సారథ్యంలో ఈ ప్రదర్శన జరిగింది..

# నేడు రాజ్ భవన్ కు కేటీఆర్ బృందం

- 'బొగ్గు'కుంభకోణంపై విచారణ కోరే అవకాశం

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

**దేముద్ర, తెలంగాణ బ్యూరో:**

నైనీ బొగ్గు టెండర్ల కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రతినిధి బృందం నేడు రాజ్‌భవన్‌ను సందర్శించనుంది. ఈ మేరకు బృందం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసేందుకు అపాయింట్‌మెంట్ తీసుకుంది. సింగరేణిలో జరిగిన అవినీతికి సంబంధించిన పూర్తి ఆధారాలు, వివరాలతో కూడిన నివేదికను గవర్నర్‌కు సమర్పించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కుంభకోణంలో సీఎం సహా పలువురు మంత్రులు భాగస్వాములయ్యారనే ఆరోపణలపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కోరనుంది. రాష్ట్ర సంపదను దోచుకున్నవారు పదవుల్లో కొనసాగేందుకు నైతిక, రాజ్యాంగ హక్కు లేదని పార్టీ డిమాండ్ చేసింది.

# వికసిత్ భారత్ స్పెషల్

- ఐదు అంశాలతో చారిత్రాత్మక ఘట్టం

**ముద్ర, ఢిల్లీ :**

ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చారిత్రక ఘట్టాలకు వేదికయ్యాయి. ఈసారి కవాతులో భారత్ తన సైనిక పటిమను, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా, మునుపెన్నడూ లేని విధంగా ఐదు కొత్త విభాగాలు మొదటిసారిగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నాయి. వికసిత్ భారత్ సంకల్పంతో సాగిన ఈ పరేడ్‌లో ఈ కొత్త అదనపు ఆకర్షణలు దేశాభివృద్ధికి నిదర్శనంగా నిలిచాయి.

**ఆల్ ఉమెన్ లాజిస్టిక్ కార్ప్స్**

ఈ ఏడాది పరేడ్‌లో అత్యంత కీలకమైన అరంగేట్రం ఆల్ ఉమెన్ లాజిస్టిక్ కార్ప్స్ . భారత సైన్యంలో మహిళా సాధికారతను చాటుతూ, రవాణా, సరఫరా విభాగాల్లో మహిళల పాత్రను హైలైట్ చేస్తూ ఈ దళం మొదటిసారి కర్తవ్య పథ్‌పై కదం తొక్కింది. ఇది యుద్ధరంగంలోనూ, క్లిష్ట పరిస్థితుల్లోనూ మహిళలు కీలక బాధ్యతలు చేపట్టగలరనే సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

**మేడ్ ఇన్ ఇండియా అటాక్ డ్రోన్ వ్యవస్థ**

సాంకేతిక రంగంలో భారత్ సాధించిన ప్రగతికి ప్రతిరూపంగా మేడ్ ఇన్ ఇండియా అటాక్ డ్రోన్ వ్యవస్థలు ఈసారి కవాతులో భాగమయ్యాయి. స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన ఈ ఆధునిక డ్రోన్లు, సరిహద్దు రక్షణలో మన సామర్థ్యాన్ని ప్రతిబింబించాయి. రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ సాధించిన విజయాన్ని పరేడ్ వీక్షకులకు కళ్ళకు కట్టినట్లు చూపించాయి.

**ప్రత్యేక డాగ్ స్క్వాడ్'**

భద్రతా దళాలతో పాటు, ఈసారి కేంద్రీయ





రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ప్రత్యేక డాగ్ స్క్వాడ్ మొదటిసారిగా పరేడ్‌లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో ,నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో బాంబులను గుర్తించడంలో కీలక పాత్ర పోషించే ఈ శునక దళం, అత్యంత క్రమశిక్షణతో కవాతు చేయడం చూసి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు.

**గగన్‌యాన్ ప్రత్యేక బృందం**

అంతేకాకుండా, అంతరిక్ష పరిశోధనల్లో భారత్ సాధించిన మైలురాళ్లను ప్రతిబింబిస్తూ గగన్‌యాన్ ప్రత్యేక బృందం, దానికి సంబంధించిన నమూనాలు ఈ సారి పరేడ్‌లో తొలిసారి కనిపించాయి. మానవ సహిత అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతున్న భారత్, భవిష్యత్ అంతరిక్ష వీరుల సాహసాన్ని ఈ వేదిక ద్వారా ఘనంగా చాటిచెప్పింది.

సాంస్కృతిక విభాగంలో మొట్టమొదటిసారిగా గిరిజన కళాకారుల ప్రత్యేక ఫ్లోట్ భాగమైంది, ఇది భారతదేశంలోని మారుమూల ప్రాంతాల కళలను , సంప్రదాయాలను జాతీయ వేదికపై ప్రదర్శించింది. ఈ ఐదు కొత్త విభాగాలు 2026 రిపబ్లిక్ డే వేడుకలకు సరికొత్త శోభను తీసుకువచ్చాయి, భారత్ ఒక శక్తివంతమైన, ఆధునిక దేశంగా ఎదుగుతున్న తీరును ప్రపంచానికి చాటాయి.



సినీ చరిత్రలో టాప్ 2 చిత్రం : ద షావ్ షంక్ రిడెమ్షన్

ఆశకు ప్రతీకగా నిలిచిన భావోద్వేగ కథ. ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయిన సినిమా

# పట్టణ పేదలకు 72 గజాలు

- అధికారులు ప్రభుత్వ స్థలాలు గుర్తించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ముద్ర, మహబూబాబాద్ :**



ఇళ్ల స్థలాలు లేని, అర్హులైన ప్రతీ పట్టణ పేదలందరికీ 72 గజాల చొప్పున ఇళ్ల స్థలం కేటాయించే మహత్తరమైన కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు రాష్ట్ర హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. దీని కనుగుణంగా అధికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన వారికి మంజూరైన రైతు సబ్సిడీ యంత్రాలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ తో కలిసి అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వచ్చే ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. , అలాగే ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు. నాటి ప్రభుత్వం కేవలం రైతు బంధు ఇచ్చి చేతులు దులుపుకుందని చెప్పారు. కానీ ప్రజా పాలనలో రైతు భరోసా, బోనస్ అందిస్తూనే వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ పై రైతులకు అందిస్తున్నామన్నారు. గడచిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజా ప్రభుత్వం రావాలని, ప్రజా ప్రభుత్వం వస్తేనే రైతన్నల కష్టాలు తీరతాయని, రైతులను ఇబ్బంది పెట్టిన బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి రైతులకు మేలు చేసే ప్రజాప్రభుత్వాన్ని బలపర్చారన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల పాలిట గుదిబండగా మారిన ధరణిని బంగాళాఖాతంలో వేసి.. భూ భారతి చట్టాన్ని తెచ్చి భూ తగాదాల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు అన్ని విధాలా మేలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో తప్పకుండా గెలిపించాలని కోరారు. ప్రజల సుభిక్షం కోసం ఇప్పటికే నిరుపేదలకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, విద్యార్థులకు కాస్మొటిక్ మెస్ ఛార్జిలు పెంపు, ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలు, రాష్ట్రంలో సుమారు 26 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత పాలకులు పదేళ్లు అధికారంలో ఉన్నా రుణమాఫీ చేయకుండా రైతన్నలను అరిగోస పెట్టారన్నారు. డబుల్ బెడ్రూంలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్, యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పొత్తుపై నిర్ణయం తీసుకోలేదు

- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది
- టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**



అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన తాము మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీతో పొత్తుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం చెప్పారు. తమ అభిప్రాయాన్ని కాంగ్రెస్‌కు స్పష్టంగా చెప్పామని తెలిపారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ తెలంగాణ బిడ్డపై ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సింగరేణిని కార్పొరేట్ శక్తుల చేతిలో బంధీ కానీయొద్దని పిలుపునిచ్చారు. తాను కూడా ఫోన్ ట్యాపింగ్ కేసు బాధితుడినే అన్నారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ చేసేటప్పుడు లేని భయం.. విచారణ సమయంలో మొదలైందని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే.. బీఆర్ఎస్ నేతలు చేయని అవినీతి లేదని విమర్శించారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం తప్పా ఎవరూ బాగుపడలేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని కోదండరాం పిలుపునిచ్చారు.



# దేశం కోసం బిచ్చగాడిలా..

- మయన్మార్‌లో రహస్య ఆపరేషన్
- శౌర్యచక్రతో సత్కారం

**న్యూ ఢిల్లీ :**
అజిత్ ధోవల్.. ఈ పేరు చాలా మందికి తెలిసే ఉంటుంది. పాకిస్తాన్‌లో బిచ్చగాడిలా ఉండి.. అక్కడి సైనిక రహస్యాలు తెలుసుకుని.. భారత్ రక్షణ చర్యల్లో కీలకంగా మారారు. ఇప్పటికీ ఆయన సైనిక సలహాదారుగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తాజాగా అజిత్ ధోవల్ తరహాలో మయన్మార్‌లో రహస్య ఆపరేషన్‌తో మరో వీరుడు వెలుగులోకి వచ్చాడు. మయన్మార్ భూభాగంలో రహస్య ఆపరేషన్ నిర్వహించి ఉగ్రవాద క్యాంప్‌ను ధ్వంసం చేసింది. తాజా శౌర్య చక్ర పురస్కార ప్రకటనతో ఈ విషయం బయటపడింది. 21వ పారా స్పెషల్ ఫోర్స్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ ఘటాగె ఆదిత్య శ్రీకుమార్‌కు ఈ గొప్ప గుర్తింపు లభించింది.

**ఆపరేషన్ ఇలా..**
2025 జూలై 11-13 మధ్య భారత-మయన్మార్ సరిహద్దులో ఈ చర్య జరిగింది. దేశ వ్యతిరేక మూకల శిబిరాన్ని లక్ష్యంగా చేసుకుని కచ్చితమైన దాడి చేశారు. యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (ఇండిపెండెంట్) 9 మంది నాయకులను ట్టు పెట్టింది. కేంద్రం వివరాలు వెల్లడించకపోయినా, ఈ పురస్కారం దానిని ధ్రువీకరించింది.

**సరిహద్దు విభజన ఉద్యమం..**
భారత్‌కు మయన్మార్‌తో 1,600 కి.మీ. సరిహద్దు ఉంది. అస్సాం ఫ్రాంట్‌లో యఎల్ఎఫ్ఏ (1)విడిపోయే డిమాండ్‌తో కార్యకలాపాలు చేస్తోంది. మయన్మార్‌లోని సగైంగ్ ప్రాంతం ఈ ఉగ్రవాదులకు ఆశ్రయంగా మారింది. డ్రోన్, క్షిపణి దాడులతో ఈ ఆపరేషన్ విజయవంతమైంది.ఇలాంటి రహస్య చర్యలపై కేంద్రం ధ్రువీకరణ అరుదు, ఇది ఆపరేషన్ విజయాన్ని సూచిస్తుంది. సరిహద్దు భద్రత పెరిగి, ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గుతాయి. భవిష్యత్‌లో ఇలాంటి ఆపరేషన్లు పెరిగే అవకాశం ఉంది.

# ఆమెకు 46.. అతడికి 23

- యువకుడితో కలిసి వివాహిత అదృశ్యం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**



ఒక ఆడ, ఒక మగ మధ్య సంబంధం ఏర్పడే క్రమంలో వయసు అంతరం ఒక పరిధి వరకే ఉండాలి. అది దాటితే అది ఆడకైనా, మగకైనా ఇబ్బందే. వెనుకటి రోజుల్లో పెళ్లిళ్లు చేసే క్రమంలో పెద్దలు వయసు అంతరాన్ని ఎక్కువగా ఉండకుండా చూసుకునేవారు. ఆ రోజుల్లో బాల్య వివాహాలు జరిగినప్పటికీ.. ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. కానీ, నేటి కాలంలో అలాంటి పరిస్థితి లేదు. వయసు అంతరంతో పని లేకుండానే సంబంధాలు ఏర్పడుతున్నాయి. కొన్ని సందర్భాలలో అవి దారుణాలకు దారితీస్తున్నాయి. అటువంటిదే ఈ సంఘటన కూడా. అది తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ ప్రాంతం. ఈ ప్రాంతంలో ఆర్తి (46), ఆమె భర్త పాశ్వాన్ నివాసం ఉంటున్నారు. వీరిద్దరిది కూడా ఉత్తర భారత దేశంలో ఓ నగరం. చాలా సంవత్సరాల క్రితమే వీరు హైదరాబాద్ నగరానికి వలస వచ్చారు. ఇక్కడే స్థిరపడ్డారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. వీరికి పిల్లలు కూడా ఉన్నారు. అయితే ఇటీవల ఆర్తి ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. ఇది పాశ్వాన్ లో అనుమానం కలిగించింది. ఆర్తి తీరును పసిగట్టాలని భావించిన పాశ్వాన్ ఆమె కదలికలపై దృష్టి పెట్టాడు. ఇదే క్రమంలో ఆమె శ్రీధర్ (23) అనే వ్యక్తికి దగ్గర అయినట్టు గుర్తించాడు. శ్రీధర్ వయసు ఆర్తిలో సగం ఉంటుంది. అయినప్పటికీ అతడి మీద ఆమె మనసు పారేసుకున్నట్టు భర్త గుర్తించాడు. ఇదే విషయంపై ఆర్తిని నిలదీశాడు. దీంతో ఆమె పొంతన లేని సమాధానం చెప్పింది. ఈ నేపథ్యంలో భర్త ఆమెను ఈసారి మరింత తీవ్రంగా హెచ్చరించాడు. ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన పరిణామాలు ఉంటాయని చెప్పాడు. దీంతో ఆర్తి భర్త మీద కోపం పెంచుకుంది. అంతేకాదు శ్రీధర్ తో కలిసి వెళ్లిపోయింది.
భార్య ఆర్తి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడం.. ఆమెకు సంబంధించిన వస్తువులు కనిపించకపోవడంతో భర్త పాశ్వాన్ కు అనుమానం వచ్చింది. దీంతో అతడు జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. తన భార్య కనిపించడం లేదని ఫిర్యాదు చేశాడు. శ్రీధర్ అనే యువకుడి మీద తనకు అనుమానం ఉందని పేర్కొన్నాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆ మధ్య ఉత్తరప్రదేశ్లో కూడా ఓ వివాహిత ఇలానే తనకంటే వయసులో చిన్నవాడైన వ్యక్తితో కలిసి వెళ్లిపోయింది. చివరికి ఆమె భర్త పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు వారిద్దరిని కష్టపడి వెతికి తీసుకొచ్చారు. ఆ తర్వాత వారిద్దరికీ పోలీస్ స్టేషన్ లోనే ఆ భర్త వివాహం చేయడం విశేషం.



# క్రీడా స్ఫూర్తితో ఆడుతూ.. దేశ ఖ్యాతిని చాటాలి

- ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి.

**ముద్ర, ఖమ్మం :**

క్రికెట్ క్రీడలో ను క్రీడా స్ఫూర్తితో ఆడుతూ భారతదేశ ఖ్యాతిని చాటే విధంగా ఆ స్థాయికి ఎదగాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా ఎంపీ క్యాంపు కార్యాలయ ఆవరణలో 8 రాష్ట్రాల మహిళా క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో భారతదేశం తరపున మీరంతా రిప్రజెంట్ చేసే స్థాయికి ఎదగాలని ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆకాంక్షించారు. దివంగత ఇందిరాగాంధీ పేరుతో ఇందిరాగాంధీ 5వ జాతీయ స్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న మహమ్మద్ మతిన్ సేవలు భేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహమ్మద్ మతీన్ , ఏ డబ్ల్యు టి సి ఏ డైరెక్టర్ సందీప్ ఆర్య, సీనియర్ జర్నలిస్ట్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కోసం 'యుద్ధభేరి'

- కేంద్ర గణనలో ప్రధాన కులాలతో పాటు
- బీసీల్లోని ప్రతి ఉప కులాన్నీ విడివిడిగా లెక్కించాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో బీసీల హక్కుల కోసం తాము 'యుద్ధ భేరి' మోగిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న కులగణనలో కేవలం ప్రధాన కులాలే కాకుండా, బీసీల్లోని ప్రతి ఉప కులాన్ని కూడా విడివిడిగా లెక్కించాలని డిమాండ్ చేశారు. బీసీ కుల గణన విషయంలో కేంద్ర ప్రభుత్వం మోసానికి పాల్పడుతోందని ఆమె ఆరోపించారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన కుల గణన డాక్యుమెంట్‌లో 'బీసీ' అనే స్పెషల్ కాలమ్ లేకపోవడం బీసీ సామాజిక వర్గాలను అవమానించడమేనని ఆమె మండిపడ్డారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం బంజారా హిల్స్‌లోని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో 2011లో కాంగ్రెస్ పార్టీ బీసీలను ఏ విధంగానైతే వంచించిందో ఇప్పుడు 2026లో బీజేపీ ప్రభుత్వం అదే పద్ధతిలో అన్యాయం చేస్తోందని విమర్శించారు. కేంద్రం నిర్వహించే జనగణనలో బీసీల కాలమ్ లేకపోవడం, సబ్ క్యాస్ట్ ను లెక్కించే కాలమ్ లేకపోవడం సహా జనగణనలో ఆయా కులాల డిమాండ్లపై ఈ నెల 29న హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఈ విషయంలో బీసీ మేధావులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఈ భేటీలో బీసీలు, ఉప కులాలు, సంచార జాతులతో చర్చించి, ఏ కులం ఎంత శాతం ఉందో శాస్త్రీయంగా ఒక నివేదికను తయారు చేస్తామని అన్నారు. ఆ డాక్యుమెంట్‌ను తెలంగాణ జాగృతి తరపున కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి, మా హక్కులను సాధించుకుంటామని కవిత తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీసీ కుల గణనపై తప్పుడు గణాంకాలను వెల్లడిస్తోందని మండిపడ్డారు. దీంతో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.



# 'ఒకే దేశం ఒకే ఎన్నిక' దిశగా..

- జనగణన ముగిసిన వెంటనే..
- నియోజకవర్గాల పునర్విభజన
- వచ్చే ఎన్నికలలోపే ప్రక్రియ పూర్తి
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణన ముగిసిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. , ఈ మొత్తం ప్రక్రియ వచ్చే ఎన్నికల లోపే పూర్తవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జనగణన ప్రక్రియకు ఎక్కువ సమయం పట్టదని చెప్పారు. కేవలం 6 నెలల కాలంలోనే దీన్ని పూర్తి చేసే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. జనగణన అనేది కేవలం జనాభా లెక్కలకే పరిమితం కాకుండా, శాస్త్రీయ పద్ధతిలో జరుగుతుందన్నారు. దీంతో నియోజకవర్గాల పునర్విభజనకు మార్గం సుగమం అవుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ల అమలుకు జనగణన, పునర్విభజన అనేవి కీలకమైన అడుగులని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. ఈ ప్రక్రియలన్నీ పూర్తయ్యాక, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 'ఒకే దేశం ఒకే ఎన్నిక' దిశగా అడుగులు పడుతున్న తరుణంలో, తెలంగాణలో కూడా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
మంగళవారం
27.01.2026



మీ ముద్ర వేయండి
నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..
మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com

## దేశ ప్రజల రక్షణ కవచం
# భారత రాజ్యాంగం

**జనవరి 26 '77 వ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో**

బానిస సంకెళ్లు తెంచుకున్న భారత్
స్వయంపాలన దిశగా సాగిన
శుభవేళ కులం మతం ప్రాంతం
ఏదైనా అందరిని కలిపే
రాజ్యాంగం వెలిసిన రోజు
గణతంత్ర మే మన పాలనా
తంత్రమైన నిలిచిన రోజు

అమరుల త్యాగాల పునాదులపై
ప్రజాస్వామ్య సౌధం గర్వంగా
నిలుస్తుంది ప్రజలకు హక్కులిచ్చి
స్వేచ్ఛను ప్రసాదించింది

వయోజన ఓటింగ్ హక్కుతో
రాజ్యాధికారంలో అందరికి
సమానత కల్పించిన రోజు
హక్కులు బాధ్యతలు గుర్తుచేసి
అత్యున్నత శాసనమేరాజ్యాంగమై
మనకు దిక్సూచిగా నిలిచింది

ప్రజలే ప్రభువులు అని చాటిన
ప్రజాస్వామ్య కరదీపిక
భిన్నత్వంలో ఏకత్వం లౌకిక
స్వామ్య వాద గణతంత్ర రాజ్యాంగా
స్వేచ్ఛా స్వాతంత్రం సమానత్వం
సౌభ్రాతృత్వం ప్రజలందరికి
ప్రసాదించిన రోజు

న్యాయం ధర్మం పునాదులపై
నిలిచిన నవ భారతం
కుల మతాలు భేదం లేని
భారతాన్ని నిర్మిద్దాం
అంబేద్కర్ ఆశయాల
సాధనకై
సాగుదాం



ప్రజాస్వామ్య రక్షకులుగా
నిలుద్దాం

అవినీతి లేని
పాలన మన
గమ్యం కావాలి
అందరికి విద్య వైద్యం
అందరికి ఆహారం ఉపాధి
అందే అవకాశాల కల్పనకై
పాటుపడుదాం

హక్కుల రక్షణ బాధ్యతల
నిర్వహణ లో సమతుల్యత
పాటిద్దాం ప్రణాళికలే
ప్రగతికి మార్గమై వెలగాలి

విద్వేషాలను విడనాడి అభివృద్ధి
దిశగా దేశాన్ని ముందుకు తీసుకు
వెలుధాం

అవినీతి రహిత హింస రహిత
దేశంగా వికసిత భారత్ లక్ష్య
సాధనకు ఆత్మనిర్భారత భారత్
నిర్మిద్దాం
రాజ్యాంగ ఫలాలు సామాన్యుని
ముంగిట చేర్చుద్దాం

రాజ్యాంగమే భరత జాతి
అభ్యుదయానికి దారి దీపమై
వెలుగాలి
అభివృద్ధి సంక్షేమంతో
భారత్ ప్రజల జీవితాలలో
వెలుగులు తేవాలి

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**మాజీ కరెస్పాండెంట్,**
**జస్టిస్ కుమారయ్య లా కాలేజీ**
**కరీంనగర్,**
**(ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ కుమారయ్య 1969 1971),**
**తెలంగాణ వికాస వేదిక,**
**కరీంనగర్,**
**9440245771**

# ట్రంప్‌కు గ్రీన్ ల్యాండ్ ఎందుకు కీలకం?

ఈ జనవరి 3 న అమెరికా సైన్యం వెనెజులా రాజధాని కారకాస్ లో ఆదేశ అధ్యక్ష భవనంపై అర్ధరాత్రి దాడిచేసి అధ్యక్షుడైన నికోలస్ మదురో ,అయన భార్యను అపహరించి అమెరికాలోని బ్రూక్లిన్ జైల్లో పెట్టి మాదక ద్రవ్యాల అక్రమరవాణా పేరుతొ విచారణ ట్రంప్ ప్రభుత్వం చేపట్టింది.గతకొంతకాలంగా వెనుజుల చుట్టూ సముద్రజలాలలో అమెరికన్ యుద్ధ నౌకలు బోటులలో ప్రయాణించే వారిపై దాడిచేసి మాదక ద్రవ్యాలను రవాణాచేస్తున్నారనే నెపంతో చంపివేసి ,అర్ధరాత్రి హఠాత్తుగా అధ్యక్షున్ని అపహరించి ట్రంప్ తన నిజరూపాన్ని చాటాడు.తెలుగులో ఒక సామెత వుంది.కుక్కను చంపాలంటే అది పిచ్చిదనే ముద్ర వేయాలి.వెనుజుల మాదక ద్రవ్యాలను సరఫరాచేస్తుందనే నెపంతో ఆదేశము చుట్టూ పహారా కాస్తూ న్నట్టు నటిస్తూ ఆదేశములోనున్న అపారంగా వున్నా చమురు,గ్యాస్ నిల్వలపై ,ఖనిజ సంపదపై కన్నేసి స్వాధీనం చేసుకున్న విషయయం స్పష్టమైనది.

### డెన్మార్క్ ఆదీనంలో ఎందుకు గ్రీన్ ల్యాండ్ వుంది?

నైసర్గికంగా గ్రీన్ ల్యాండ్ ఉత్తర అమెరికా కండంలోవున్నా మూడువేల కి.మీ. దూరం లోనున్న డెన్మార్క్ వలసపాలనో గత మూడు వందల ఏళ్ళ నుండి ఇటీవలి కాలం వరకు ఉండిపోయింది.రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ నాజీ ప్రభుత్వం డెన్మార్క్ ను ఆక్రమించుకున్న దశలో ,అమెరికా గ్రీన్లాండ్ పై దాడిచేసి అక్కడ అమెరికా మిలిటరీ స్థావరాన్ని ,రేడియో స్టేషను ను ఏర్పాటు చేసుకుంది.యుద్ధం ముగిసిన తర్వాత 1951 లో అమెరికాకు ,డెన్మార్క్ కు జరిగిన రక్షణ ఒప్పందంలో భాగంగా అక్కడ అమెరికా మిలిటరీ స్థావరాన్ని పెర్మనెంటుగా ఏర్పాటు చేసుకొనే వెసులుబాటు అమెరికాకు దొరికింది.1953 లో తిరిగి ఈ ఐలాండ్ డెన్మార్క్ రాచరికంలో బాగమైనది.ఇక్కడి ప్రజలు ఆనాటినుండి డెన్మార్క్ పోరులుగానే గుర్తించబడ్డారు.1979 లో జరిగిన రెఫరెండంలో హోమ్ రూల్ లభించటంతో గ్రీన్ ల్యాండ్ భూభాగంలో అన్ని వ్యవస్థలపై ఐలాండ్ ప్రభుత్వానికి అధికారం లభించింది.డెన్మార్క్ మాత్రం విదేశీ పాలన,రక్షణ రంగాలపై అధికారాన్ని పొందాయి.అమెరికా ప్రపంచంలోని సుమారు ఎనబై దేశాల్లో 850 రక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని చీమ చిటుక్కు మన్నాతెలిసే గూఢచారి వ్యవస్థను ఏర్పాటు చేసు కొంది.

### ట్రంప్ కు ఎందుకు గ్రీన్ ల్యాండ్ పై అపేక్ష?

ట్రంప్ ఎన్నికల సందర్భంలో మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మెగా) అనే నినాదం జి ఓ పి వారు బహుళ ప్రచారం చేసిన విషయం అందరికి గుర్తుండే ఉంటుంది.అప్పుడు




ట్రంప్ గ్రీన్లాండ్ ను ఆక్రమించుకుంటామని,కెనడాను అమెరికా యాభై ఒకటవ రాష్టంగా కలిపేసుకుంటామని చెప్పినప్పుడు ,ఆ ... ఏదో చపలచిత్తంతో మాట్లాడుతున్నదనుకున్నారు.కానీ ఇప్పుడు వెనుజుల ఆక్రమణ ,ఇరాన్ పై దాడిచేస్తామనటం,గ్రీన్ లాండును అవసరమైతే కొంటాం,లేదా బలప్రయోగంతో ఆక్రమించేసుకొంటాం అంటం అమెరికా కేంద్రంగా వున్నా ఐక్య రాజ్యసమితి నియమాలను,ప్రజాస్వామిక దేశాల సార్వభౌమదికారాన్ని కాదనటం,విదేశాల అంతర్గత విషయాల్లో జోక్యంచేసుకోవటం ,బలప్రాయోగాలు పూనుకొంటాం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించటవమే అవుతుంది.

### ఇక చిన్న దేశాలకు పేదదేశాలకు రక్షణ ఎలా ?

ఇంతకూ గ్రీన్ ల్యాండ్ కావలనటానికి అమెరికాకు రక్షణ కలిపించటానికేనని, ఇప్పుడు తాము దాన్ని స్వాధీనం చేసుకోకుంటే త్వరలో రష్యా, చైనాలు ఆక్రమించేసుకుంటాయని కమ్యూనిస్ట్ బూచిని చూపిస్తున్నాడు.ఇందులో భాగంగా గత ఏడు మార్చిలో అమెరికా వైస్ ప్రెసిడెంట్ జె డి వాన్స్ ను అక్కడికి సతీసమేతంగా పంపి గ్రీన్ ల్యాండ్ లో చిచ్చు రేపేందుకు డెన్మార్క్ పై తిరుగుబాటు లేపేందుకు ,డెన్మార్క్ గ్రీన్ ల్యాండ్ వాసులను పట్టించుకోవటం లేదని అందుకే అక్కడ అభివృద్ధి లేదని ,పేదరికం అక్కడి ప్రజల్లో తాండవిస్తున్నదని చెబుతూ ప్రజలు అమెరికాలో కలిస్తే వారు అదృష్టవంతులవుతారు అని చెప్పిచూసాడు. కాదు కూడదంటే బలవంతంగా అమెరికాలో కలిపేసుకుంటామని చెప్పేసాడు.ఇటీవల ట్రంప్ వారికీ డబ్బు ఆశచూపాడు .ఒక్కొరికి లక్ష డాలర్లు ఇస్తామని.కానీ అక్కడి ప్రధానమంత్రి జేంస్ ఫ్రెడరిక్ నీల్సోన్ మాట్లాడుతూ తాము అమ్మకానికి లేమని, తాము గ్రీన్ ల్యాండ్ దేశస్తులుగానే ఉంటామని ఒకవేళ అమెరికా ,డెన్మార్క్ దేశాల్లో ఏది కావాలో గ్రీన్ ల్యాండ్ వాసులు నిర్ణయించుకోవలసి వస్తే తాము డెన్మార్క్ దేశాన్నే కోరుకుంటామని చెప్పారు.

ఇటీవలనే ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ,స్వీడన్ ,నార్వే,పోలాండ్ దేశాలు ఒక సంయుక్త ప్రకటనలో గ్రీన్ ల్యాండ్ దేశాన్ని డెన్మార్క్ దేశానికే చెందుతుందని తెలియచేసారు.కడపటి వార్తలందే సరికి వీటిలోని కొన్ని దేశాలు వారి సైన్యాన్ని గ్రీన్ ల్యాండ్ కు పంపుతున్నట్టుగా తెలుస్తుంది.డెన్మార్క్ చాల శాంతి కాముక దేశము, అక్కడ మిలిటరీఅమెరికా పోలీసులకంటే తక్కువ.

ట్రంప్ ప్రధాన సలహాదారుడు స్టీఫెన్ మిల్లర్ ,ఫారిన్ సెక్రటరీ రూబియో,గ్రీన్ ల్యాండ్ పై ఆక్రమణ ఆగదని తేల్చి చెబుతున్నారు.ఇంటన్కు గ్రీన్ ల్యాండ్ లో వున్నా అపారమైన రేర్ ఎర్త్ మెటల్,ఐరన్ ఒర్,పెట్రో లియం,సహజ వాయుల స్వాధీనమేకా కుండా ముందు ముందు వాతావరణ మార్పులతో గ్లోబల్ వార్మింగ్ వాళ్ళ గ్రీన్ ల్యాండ్ గడ్డ పై నున్న మంచు కరగటం వల్ల ఆర్కిటిక్ కు అంటార్కిటిక్ సముద్రానికి దూరం తగ్గి నౌకరవనమార్గం దూరం తగ్గి అమెరికా రవాణా సుభతరం కావటం,కోల్డ్ వార్ పీరియడ్ లోనే అమెరికా గ్రీన్ ల్యాండ్ పై న్యూ క్లియర్ మిస్సెల్స్ స్టేషన్ ఏర్పాటుకు ప్రయత్నించగా అప్పటి ఇంగినీరింగ్ సమస్యలు,డెన్మార్క్ అబ్యంతరంతో ఆగిపోయిన కార్యాన్ని పూర్తిచేయటం ట్రంప్ లక్ష్యం .

అంతే కాదు ఇటీవల ట్రంప్ చైనా పై అధిక టారిఫ్ విధించినప్పుడు చైనా తమ రేర్ ఎర్త్ మెటల్స్ ను అమెరికాకు ఎగుమతి ఆపేసింది.దీనితో అమెరికాలోని ఈ వి కార్ల పరిశ్రమ,మైక్రోచిప్స్ తయారీ ఆగిపోయింది. ఆ వెంటనే ట్రంప్ చైనా దారిలోకి వచ్చి తరిఫల ఉపసంహరించుకొన్నాడు.ఇప్పుడు అలంటి రేర్ ఎర్త్ మెటల్స్ లభ్యత గ్రీన్ లాండ్లో వుంది.ట్రంప్ తదుపరి లక్ష్యం పనామా కెనాల్ ను స్వాధీనం తెచ్చుకోవటమే,ఆ తదుపరి కెనడాను యాభయ్ ఒకటవ రాష్ట్రంగా అమెరికాలో కలిపేసుకోవటమే మిగిలింది. జెర్మనీ నాజీ నియంత హిట్లర్ కూడా తొలుత పోలాండ్ ను స్వాధీనం చేసుకొని తదుపరి యూరోప్ ఆక్రమణ పూర్తి కావొస్తున్నా తరుణంలో అటు స్టాలిన్ ,ఇటు చర్చిల్ రంగంలోకి దిగటంతో చివరలో ఆనా టి అమెరికా ప్రెసిడెంట్ రూజ్వెల్ట జోక్యంతో హిట్లర్ మరణ కాండకు అడ్డుకట్ట వేయటం జరిగింది. ఈజీ వే లేదా హార్డ్ వే అంటున్న ట్రంప్ కు ఎవరు ముకుతాడు వేస్తారో చూడాలి..

**గ్రీన్ ల్యాండ్ ఎందుకు ?**

అలాగే ఇప్పుడు ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత పెద్దదయిన ఐలాండ్ గ్రీన్లాండ్.ఇది డెన్మార్క్ దేశ అధిపత్యంలోనున్న సెమిఅతనమస్ ప్రతిపత్తి కలిగిన దేశం.ఇది ఆర్కిటిక్ వలయంలో ఉంటుంది.దీని విస్తీర్ణం 2 .2 మిలియన్ల కిలోమీటర్లు.ఇంత పెద్ద ప్రాంతంలో కేవలం 56 వేలమంది మాత్రమే నివాసముంటారు.వీరంతా నుయిట్ జాతికి చెందిన ఇండీజీనియస్ ప్రజలు.వీరు ఎక్కడినుంచో వచ్చిన వలస జీవులు కారు.ఒకరంగా ఎస్కిమో జాతికి చెందినవారు.వీరి ప్రధాన వృత్తి చేపలు పట్టడం,మంచు గడ్డల్లో నివసించే వాల్రస్,రైన్ ధీరులను వేటాడటం వీరి ప్రధాన వృత్తి.ఈ దేశంలోని 80 % ప్రాంతం మంచుతో కప్పబడివుంటుంది.ఈ దేశంలోని అధికభూబాగంలో ఇప్పటివరకు మానవుడు నడయాడని ప్రాంతమే ఎక్కువ.ఈ దేశ వాసులు ఎక్కువగా నైరుతి తీర ప్రాంతంలో నున్న రాజధాని నూక్ పరిసరాలలోనే నివసిస్తారు.ఎక్కడికయినా ప్రయాణం చేయాలంటే హెలీకాప్టర్ల లో, విమానాల లో, నౌక ల లోనే ప్రయాణించాలి.

**డాక్టర్ కొండి సుధాకర్ రెడ్డి**
రిటైర్డ్ సీనియర్ లెక్చరర్,
8985037713

# బ్యాంకు ఉద్యోగుల సమ్మె!

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ రంగం చాలా కీలకమైనది. దేశ స్వాతంత్రానికి ముందు బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తిగా ప్రవే టు పెట్టుబడిదారి చేతుల్లో ఉండేవి. అవి వారి సొంత ప్రయోజనాల కోసం మాత్రమే నడిపేవారు. అవి పట్టణాలలో మాత్రమే బ్యాంకుల బ్రాంచీలు ఉండటం వల్ల గ్రామీణ ప్రజలకు ముఖ్యనంగా వ్యవసాయ రైతాంగానికి ఎలాంటి ఆర్థిక సహకారం అందించేవి కావు.1967 సంవత్సరం నాటికి మన జాతీయ ఆదాయంలో వ్యవసాయ రంగం 60 శాతం వాటాను సమకూర్చేది. అయితే ఆ రంగానికి బ్యాంకులు ఇచ్చే రుణాలు మాత్రం

**ఉజ్జిని రత్నాకర్ రావు**
**ఏఐటీయూసీ,**
**రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి**
**9490952646**

0.2 శాతం మాత్రమే ఉండేది. దీన్నిబట్టి బ్యాంకింగ్ పరిస్థితిని ఏవిదంగా ఉండేదో మనం అర్థం చేసుకోవచ్చు. దేశంలోని పేద-చిన్న కారు రైతులు వడ్డీ వ్యాపారస్తుల వద్ద, పెత్తందార్ల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకునేవారు. 1967 లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం దే శంలోని 13 జిల్లాల్లో కనీసం ఒక్క బ్యాంకు బ్రాంచ్ కూడా లేదని తేల్చి చెప్పింది. సగటున రెండు లక్షల మంది ప్రజలకు ఒక బ్యాంకు శాఖ ఉండేది.

### బ్యాంకుల జాతీయకరణ కోసం ఉద్యమం

ఈ నేపథ్యంలో 1968-69లో ప్రైవేట్ రంగంలో ఉన్న బ్యాంకులను జాతీయం చేయాలని దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు, ఉద్యోగ కార్మిక సంఘాలు, బ్యాంకు ఉద్యోగులు ఆందోళన చేపట్టిన ఫలితంగా మొదటి స్టేజిలో 14 బ్యాంకులను, ఆ తరువాత 12 బ్యాంకులను జాతీయకరణ చేయడం జరిగింది. జాతీయకరణ ఉద్యమంలో మొదటి సారిగా బ్యాంకు ఉద్యోగులు దేశవ్యాప్తంగా సమ్మె చేయడం జరిగింది. అప్పటి నుండి ప్రభుత్వ రంగ బ్యాంకుల శాఖలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాయి. పేదలు, చిన్న రైతులు, చేతువృత్తుల వారు, వెనుకబడిన వర్గాల వారు, మైనార్టీలు, యువత, మహిళలు.. ఇలా ఆర్థికంగా- సామాజికంగా వెనకబడి ఉన్న వారందరికీ వివిధ పథకాల ద్వారా రుణ సౌకర్యాలు, సబ్సిడీలు వంటివి కల్పిస్తూ పేదరిక నిర్మూలనలో బ్యాంకులు ఎనలేని సేవలు చేస్తూ వస్తున్నాయి.1990 వ ప్రాంతంలో దేశములో సరళీకృత ఆర్థిక విధానాలు అమలు ప్రారంభమయ్యే వరకు కూడా జాతీయ బ్యాంకులు పేదల అభివృద్ధే ధ్యేయంగా పనిచేశాయి. 1991కి పూర్వం వరకు తన వంతు సామాజిక బాధ్యతను బ్యాంకులు చాలావరకు నెరవేర్చాయి.

గత కొన్ని సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం సెరవేగంగా ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే ప్రైవేటు దిశగా తన విధానాల్ని అమలు చేస్తున్నది. కొన్ని బ్యాంకులలో నష్టాలు ఉన్నవని.. పెద్ద బ్యాంకులుగా మార్చాలని 2019 లో బ్యాంకుల విలీన ప్రక్రియను చేపట్టారు. ప్రస్తుతము 12 బ్యాంకులు మాత్రమే ప్రభుత్వ రంగ బ్యాంకు బ్యాంకులుగా మిగిలాయి. ఇందులో కూడా 49 శాతం వాటాలను ప్రైవేట్ కార్పొరేట్ రంగానికి అప్పజెప్పటానికి నిర్ణయం చేయబడ్డది. 2014 నాటికి బ్యాంకులలో పారు బకాయిలు రూ.18 లక్షల కోట్లు ఉంటే 2014 తర్వాత కార్పొరేట్ కంపెనీల మొండి బకాయిలు రూ. 58 లక్షల కోట్లకు పెరిగాయి. వీటిని వసూలు చేయకుండా ఇప్పటివరకు మోడీ ప్రభుత్వం రూ.18 లక్షల కోట్లను 'రైటాఫ్' ఖాతాలో చేర్చారు( మాఫీ చేయడం జరిగింది).



### బ్యాంకింగ్ ఉద్యోగుల సేవలు

ప్రైవేట్ బ్యాంకులను జాతీయకరణ చేయటం లోనూ, విస్తృతంగా గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకు బ్రాంచీలు నెలకొల్పుటలోనూ గ్రామీణ పేదలకు, చేతి వృత్తులవారికి, సన్నకారు-చిన్న మధ్య కారు రైతులకు.. చేతి వృత్తులవారికి ప్రభుత్వ సబ్సిడీ స్కీములను అందించడంలోను బ్యాంకులో జాతీయకరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోవటంలో విశేష సేవ లందించడంలో బ్యాంకు ఉద్యోగుల సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉన్నది. బ్యాంకింగ్ వ్యవస్థను పరిరక్షించుకొనుటకు, బ్యాంకింగ్ వాటాలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, రాజకీయ పలుకుబడితో ప్రభుత్వ బ్యాంకుల నుండి వేలకోట్ల రూపాయలు అప్పులుగా తీసుకొని ఎగ్గొడుతున్నవారిపై చర్యలు, బ్యాంకు ఉద్యోగులకు వేతనాలపెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లపై అనేక సమ్మెలు చేసిన ఉద్యమ చరిత్ర బ్యాంకు ఉద్యోగులకు ఉంది.

### ఒప్పందాన్ని అమలు చేయాలని సమ్మె:

బ్యాంకింగ్ ఉద్యోగ సంఘాలు - కేంద్ర ప్రభుత్వం ద్వైపాక్షిక చర్చల్లో 2015 సంవత్సరంలో ఒప్పందం జరిగింది. ఒప్పందం జాయింట్ నోట్ ప్రకారం ప్రతి నెల 2- 4వ శనివారాలను సెలవుగా ప్రకటించగా.. మిగతా రెండు శనివారాలను సైతం సెలవుగా ప్రకటించే అంశాన్ని తగిన సమయంలో పరిశీలిస్తామని కేంద్రం హామీ ఇచ్చినది.. నేటికీ పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటికీ అమలు కాలేదని ఉద్యోగ సంఘాల నేతలు విమర్శించుతున్నారు. తిరిగి 2022-23 లో ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో సోమవారం నుంచి శనివారం వరకు రోజు వారి పనిగంటలను మరో 42 నిమిషాలకు పెంచి, మిగిలిన అన్ని శనివారాల్లో సెలవులు ప్రకటించేందుకు అంగీకారం కుదిరింది. ఈ ప్రతిపాదన ప్రభుత్వానికి పంపించి రెండేళ్లు అయినప్పటికీ ఇంకా పెండింగ్ లోనే ఉందని సంఘాలు చెప్తున్నారు.

తక్షణమే ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ జనవరి 27న దేశ వ్యాప్త సమ్మెకు బ్యాంకింగ్ రంగంలో పని చేస్తున్న 9 జాతీయ ఉద్యోగుల, అధికారుల యూనియన్స్ ( ఏఐబీఈఏ, ఏఐబీఓసీ, ఎన్ సీబీఈ, ఏఐబీఓఏ, బీఈఎఫ్ఐ, ఐఎన్ బీఈఎఫ్, ఐఎన్ బీఓసీ, ఎన్ఓబీడబ్ల్యు, ఎన్వో బీవో) యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాం క్స్ యూనియన్(యూఎఫ్ బీవో) పిలుపునిచ్చాయి. భారతదేశ వ్యాప్తంగా 10 లక్షల మంది సమ్మెలో పాల్గొంటున్నారని వారు తెలిపారు. తక్షణమే బ్యాంకు ఉద్యోగుల ఫోరంతో చర్చలు జరిపి ద్వైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. బ్యాంకింగ్ రం గాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని, గతంలో కుదిరిన ఒప్పందాలు సైతం తుంగలో తొక్కుతున్నదని వారు ఆవేదన వెలిబుచ్చారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
27.01.2026 మంగళవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews






**సినీ చరిత్రలో టాప్ 3 చిత్రం : సిటిజెన్ కేన్**

ఆధునిక సినిమాటోగ్రఫీకి పునాది వేసిన చిత్రం. కథన శైలిలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చింది.








# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- **సంక్షేమం, అభివృద్ధిపై అధికారుల ప్రసంగాలు**
- **సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు శోభ**
- **ఉత్తమ సేవలందించిన వారికి సత్కారం**
- **ప్రజల భాగస్వామ్యంతో విజయవంతమైన కార్యక్రమం**

**ముద్ర, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ :**

77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, నివాస సముదాయాలు, విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణ, పోలీసుల గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు రాజ్యాంగ విలువలు, దేశభక్తి, సంక్షేమ అభివృద్ధిపై సందేశాలు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




సైబరాబాద్ లో..



కార్వాన్ లో..



ఉప్పల్ లో..

**వికారాబాద్ లో..**

ముద్ర, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రాలతో కలిసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన రాజ్యాంగం భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా నిలబెట్టిందన్నారు. పారదర్శక పాలనతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. కొడంగల్ వైద్య కళాశాల భవనాల నిర్మాణానికి 124.50 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రోడ్ల విస్తరణ, వంతెనల నిర్మాణం, అర్బన్ పార్కుల ఏర్పాటు చేపట్టామని చెప్పారు. అనంతగిరి అర్బన్ పార్క్ పనులు 80 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, రోడ్డు భద్రత అవగాహన, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసన సభ్యులు కాలే యాదయ్య, బి.మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు రాజేశ్వరి, సుధీర్ లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**నారాయణపేటలో ..**

నారాయణపేట జిల్లాలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరేడ్ మైదానంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడగా, చిన్నారుల వేషధారణలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పరేడ్ మైదానంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమానికి కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ వినీత్



ముఖ్య అతిథులుగా హాజరై సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని కలెక్టర్ వివరించారు. ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన శాఖల స్టాళ్లను పరిశీలించారు. ఇదే సమయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో జరిగిన కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరై, కుంభం శివకుమార్ రెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో డీపీఆర్‌వో రషీద్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**హైదరాబాద్ - కొండాపూర్‌లో..**

హైదరాబాద్ కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్‌లో 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఆర్ పాలిక్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కె. రజని, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ శ్రీమతి జోస్యభట్ల కల్పన, డాక్టర్ అడపా రామారావు ప్రసంగించారు. కుల, వర్ణ వివక్షత లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ కేంద్రం సభ్యులు వి. లలిత, హోమ్ కమిటీ సభ్యులు రాజేంద్ర రావు, తమ్మారెడ్డి తాన్య, హోమ్ మేనేజర్ శ్రీనివాస్‌తో పాటు ఆశ్రమ వాసులు పాల్గొన్నారు. సీఆర్ ఫౌండేషన్ కోశాధికారి, వృద్ధాశ్రమం డైరెక్టర్ వి. చెన్నకేశవరావు కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంక్షేమ కేంద్రం విద్యార్థినులు దేశభక్తి గీతాలు ఆలపించారు.

**శేరిలింగంపల్లిలో :**

టిసాట్ నెట్వర్క్ సేవలను విద్యారంగంతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలకూ విస్తరించనున్నట్లు టిసాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని టిసాట్ (తెలంగాణ స్కిల్స్ అకడమిక్స్ అండ్ ట్రైనింగ్) కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ అనంతరం సీఈవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర దేశంగా అవతరించిందని గుర్తుచేశారు. గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా 'విజన్-2047' లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ శాఖల నుంచి టిసాట్ నెట్వర్క్‌కు స్వచ్ఛందంగా ఉచిత సేవలందించిన పలువురు ప్రముఖులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి సన్మానించారు. హార్టికల్చర్ విభాగం జాయింట్ డైరెక్టర్ బి. బాబు, ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్ వింగ్ కోఆర్డినేటర్ మిద్దె శ్రీనివాస్, మెంటల్ హెల్త్ విభాగానికి చెందిన డాక్టర్ సి.హెచ్. వెంకటసుబ్బయ్య, హిందీ బోధనలో ఉచిత సేవలందించిన డాక్టర్ సయ్యద్ మతీన్‌లను శాలువాతో సత్కరించి, మెమెంటోతోపాటు అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి టిసాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.డి. సాధిక్ అధ్యక్షత వహించగా, జనరల్ మేనేజర్ లింగారెడ్డి వందన సమర్పణ చేశారు.



**నేతాజీ నగర్‌లో..**

మెహిదీపట్నం సమీపంలోని నేతాజీ నగర్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేతాజీ పార్క్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.అప్పారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, టీఎస్ ఆనంద్ రెడ్డి, ఖాలిద్ సర్వర్, వై. నరేందర్ రెడ్డి, ఆనందం, ఏ.కృష్ణమూర్తి, రమాదేవిలు మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వహించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. దేశ స్వాతంత్ర్య సముపార్జనకు ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు, రాజ్యాంగ రూపకర్తలకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్, డాక్టర్ వరప్రసాదరావు, ఎం.వి. రంగారెడ్డి, కే. ప్రభాకర్, మహమ్మద్ అబ్దుల్ మాలిక్, దామోదర్, అంజనేయస్వామి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**క్రీడా పోటీలు.. విజేతలకు బహుమతులు**

రిపబ్లిక్ డే సందర్భంగా నేతాజీ నగర్ రెసిడెంట్స్ రిక్రియేషన్ ఫోరం ఆధ్వర్యంలో బాలబాలికలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి అసోసియేషన్ నాయకులు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే సంక్రాంతి సందర్భంగా కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా ఎంపికైన మహిళలకు అసోసియేషన్ నాయకురాలు సుధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.




**మణికొండలో..**

మణికొండలోని ల్యాంకోహిల్స్ కమ్యూనిటీలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత సౌహార్ద వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. సుమారు 1,400 అపార్ట్మెంట్లు కలిగిన ఈ నివాస సముదాయంలో పెద్ద సంఖ్యలో నివాసితులు పాల్గొని జాతీయ పతాకానికి ఘనంగా వందనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత డాక్టర్ కే. నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ల్యాంకోహిల్స్ రెసిడెంట్స్ సొసైటీ అధ్యక్షురాలు ప్రియా తాళ్లూరి, కార్యదర్శి డీఎల్ఆర్ ప్రసాద్, మాజీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, గాంధీ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

**సైదాబాద్ హౌసింగ్ బోర్డు కాలనీలో..**

సైదాబాద్ హౌసింగ్ బోర్డు కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు హాజరై జాతీయ పతాకానికి ఘనంగా వందనం చేశారు. ఉదయం 9.10 గంటలకు అసోసియేషన్ అధ్యక్షులు రాజి రెడ్డి చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశానికి కాలనీ పెద్దలు డాక్టర్ శేషిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాజిరెడ్డి, జనరల్ సెక్రటరీ శ్యామ్ సుందర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాజిరెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ హక్కులు, దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన తీరును వివరించారు. శ్రీ శ్యామ్ సుందర్ రావు పౌర హక్కులతోపాటు బాధ్యతలను గుర్తుచేస్తూ, కాలనీలో పారిశుధ్యం, పార్కింగ్ సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాలని కోరారు. డాక్టర్ శేషిరెడ్డి 60 ఏళ్ల కాలనీ ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ, విద్యావంతులైన నివాసితులందరూ కాలనీ గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. సూర్యనారాయణ కాలనీ నివాసితులను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు. కార్యక్రమం చివరలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.శ్రీరాములు వందన సమర్పణ చేశారు. అనంతరం అందరికీ అల్పాహారం, పానీయాలు పంపిణీ చేశారు. కాలనీ సభ్యులు కొన్ని సమస్యలను అసోసియేషన్ దృష్టికి తీసుకురాగా.. వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని అసోసియేషన్ హామీ ఇచ్చారు.

**మెహదీపట్నంలో :**

మెహిదీపట్నం పరిసర ప్రాంతాల్లో మజ్లిస్ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒకవైపు నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్, మరోవైపు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ కార్పొరేటర్లతో కలిసి పోటాపోటీగా వీధుల్లో తిరంగా ర్యాలీలు నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులతో కలిసి ఆనందంగా సమయం గడిపారు. పార్టీ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. త్రివర్ణ పతాకాలను చేతబట్టి చిన్నారులను ఉత్సాహపరుస్తూ నిర్వహించిన ర్యాలీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**కాప్రాలో..**

భారత రాజ్యాంగం నిర్దేశించిన స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాప్రా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, సమానత్వం, న్యాయం వంటి మూల్యాలను మార్గదర్శక సూత్రాలుగా ఎన్నుకున్న చారిత్రక రోజు గణతంత్ర దినోత్సవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డీసీ శ్రీహరి, నాచారం డీసీ నిత్యానంద్, కార్పొరేటర్ స్వర్ణ రాజు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావని రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరిలో..**

77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి పలు ప్రాంతాల్లో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మల్కాజిగిరి జోనల్ కమిషనర్ కార్యాలయం, మౌలాలి డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, అల్వాల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అల్వాల్ మీ-సేవ కేంద్రం, అంబేద్కర్ నగర్, ఓల్డ్ అల్వాల్, రాజీవ్ గాంధీ నగర్, ఇందిరా నగర్ ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజల్లో దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించారు. ఈ కార్యక్రమాల్లో జీహెచ్ఎంసీ మల్కాజిగిరి జోనల్ కార్యాలయ సిబ్బంది, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లాలో..**

కొంగర కలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై ప్రసంగించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కె. చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, శంషాబాద్ డీసీపీ బి. రాజేశ్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మల్కాజిగిరిలో..




నారాయణపేటలో..

**సినీ చరిత్రలో టాప్ 4 చిత్రం: సిచిన్డ్ లెర్స్ లిస్ట్**

మానవత్వాన్ని హృదయాన్ని తాకేలా చూపించిన సినిమా. హోలకాస్ట్ దుర్ఘటనకు సజీవ సాక్ష్యం.



# సంక్షేమం, అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా ముందంజలో ఉంది

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అభివృద్ధి ప్రగతి వివరించిన కలెక్టర్ పమేలా సత్పతి





**ముద్ర ప్రతినిధి, కరీంనగర్:**
సంక్షేమం, అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆదర్శాలే దేశ పురోగతికి పునాదని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపుదిద్దుకున్న రాజ్యాంగ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ప్రజాసంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనిక పాలనలో విద్యుత్, వ్యవసాయం, వైద్యం, విద్య, ఉపాధి, పరిశ్రమలు తదితర రంగాల్లో కరీంనగర్ జిల్లా గణనీయమైన ప్రగతి సాధిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య మహిళ, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి పథకాలు జిల్లాలో విజయవంతంగా అమలవుతున్నాయని వివరించారు.

అదేవిధంగా ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని, వైద్య, ఆరోగ్య సేవలు విస్తరిస్తున్నాయని చెప్పారు. ఇటీవల గ్రామపంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టులు, జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, జై హింద్.. జై తెలంగాణ.. అని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

# ఆదిలాబాద్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ముద్ర ప్రతినిధి, ఆదిలాబాద్:**
ఆదిలాబాద్ జిల్లాలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు ఈ సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా జరిగిన ఈ వేడుకలకు జిల్లా ప్రజలు, అధికారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

అనంతరం కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం సాధించిన ప్రగతిని ఆయన తన సందేశంలో వివరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును, సాధించిన విజయాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాలు, సాంస్కృతిక నృత్య రూపకాలు అలరించాయి. కార్యక్రమంలో భాగంగా, జిల్లాలో అంకితభావంతో విధులు నిర్వహించి, విశిష్ట సేవలు అందించిన వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు, ఆరోగ్య పాఠశాల స్టూడెంట్ ఛాంపియన్లకు, ఇతరులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు, ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలిసి కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.



అనంతరం స్టాల్ లను సందర్శించి, పలువురు రైతులకు వ్యవసాయ ఉపకరణాలు అందించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటి ల్, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్స య్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# సైనికులు ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి

## - లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యుడు తణుకు మహేష్

**ముద్ర, కరీంనగర్:**
సైనికులు ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యుడు తణుకు మహేష్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాలకు మేరకు తణుకు మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని సైనిక్ వెల్ఫేర్ భవన్ లో వీర్ పరివార్ సహాయతా యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పదవీ విరమణ పొందిన, అంగ వైకల్యం పొందిన, ఉద్యోగంలో ఉన్న సైనికుల కుటుంబాలకు, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేకంగా ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. న్యాయ సహాయ కేంద్రంలో ఒక న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటీర్ సేవలందిస్తున్నారని చెప్పారు. ఎటువంటి న్యాయ సలహాకైనా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 15100ను సంప్రదిం చాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పానెల్ న్యాయవాదులు పెరు క రంగయ్య పటేల్, శాంతి కుమార్, అశ్విని సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి మోహన్, జనరల్ సెక్రెటరీ టి శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసి గోండి రచయిత తొడసం కైలాష్ దంపతులకు అరుదైన గౌరవం



**ముద్ర, ఆదిలాబాద్:** ఆదివాసి గోండి రచయిత తొడసం కైలాష్ మాస్టరు కు కేంద్రం నుండి అరుదైన గౌరవం లభించింది. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే వేడుకలకు సతీ సమేతంగా రావాలని ఆహ్వానం రావడంతో ఆదివారం ఆయన స్వగ్రామం మావల మండల పరిధిలో గల వాఘాపూర్ నుండి గ్రామస్థుల కరతాళ ధ్వనుల మధ్య హైదరాబాద్ బయలుదేరారు. అక్కడి నుంచి దేశ రాజధాని ఢిల్లీకి ధర్మపత్నితో కలిసి విమానంలో వెళ్లి గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన అక్కడి నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. తనకు ఇంత పెద్ద గౌరవం లభించడం జీవితాంతం మరచిపోలేని అపూర్వ ఘట్టం అని.. ఇందుకు సహకరించిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియ మిత్రులకు..ఆ ఆ సంస్థల యజమానులకు ధన్యవాదాలు తెలిపారు..

# అలరించిన శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి కీర్తనలు




**ముద్ర, కరీంనగర్:**
కరీంనగర్ నడిబొడ్డున స్వయంభుగా వెలసి భక్తుల కోర్కెలను తీరుస్తూ కల్పతరువుగా విరాజిల్లుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం కరీంనగర్ ఆదర్శనగర్ కు చెందిన శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి ఆలపించిన భజన కీర్తనలు అలరించాయి. సుమారు 30 నిమిషాల వరకు 987వ భజన సత్సంగము సంకీర్తన ఆలపించారు. దాదాపు 50 మంది పాల్గొని సర్వ దేవత ప్రార్థనలు, హనుమాన్ చాలీసా ఆలపించగా భక్తులు ఆనంద పరవశులయ్యారు. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి గౌరవ అధ్యక్షుడు నలమాచు చంద్రశేఖర్ మాట్లాడుతూ తమకు ఈ అవకాశం ఇవ్వడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, మంత్రి పొన్నం ప్రభాకర్, ఆలయ చైర్మన్ చకిలం శ్రీనివాస్, కార్య నిర్వహణ అధికారి, పాలకవర్గానికి, సాంస్కృతిక ఇన్చార్జి గోగుల ప్రసాద్, రవీందర్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నలుమాచు చంద్రశేఖర్-రాణి, దగ్గుల మధుసూదన్-మౌనిక, చిట్టిమల్ల కొండయ్య-స్వర్ణలత, శ్రీరాముల రాము, విశ్వనాథుల శ్రీనివాస్, దయాసాగర్, రామిడి శ్రీధర్, ముప్ప సత్యం, మల్యాల అనంత నరసయ్య, సురేష్, సతీష్, కేశెట్టి లక్ష్మణ్ జయ, వనజ, భారతి సావిత్రి ఎలగందుల శోభ,జిల్లా కృష్ణమూర్తి కరుణ, మద్దెల అంజయ్య, రాచమల్ల రంజిత్, ఎల్లంకి ప్రదీప్ రజిత, లక్కాకుల శ్రీదేవి, పున్నమ చందర్, చిట్టిమల్ల శ్రీనివాస్ చంద్రకళ, ఆర్ ఎస్ పి రెడ్డి శశికళ, పాత విశ్వనాథం చంద్రకళ, కొండూరు అమర్నాథ్ శోభారాణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భజన మండలి సభ్యులను మెమొంటో శేష వస్త్రంతో, సర్టిఫికెట్లతో సన్మానించారు.

# పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం..

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

## - కాంగ్రెస్ లో చేరిన 100 మంది



**ముద్ర, కరీంనగర్:**
కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం కొత్తపల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో 4వ డివిజన్ గోపాల్ పూర్ దుర్షేడు నుంచి వందమంది వివిధ పార్టీల నుంచి వెలిచాల రాజేందర్రావు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేంద్ర రావు మాట్లాడుతూ సర్వే ఆధారంగా కార్పోరేటర్ టికెట్లు అధిష్టానం కేటాయిస్తుందని తెలిపారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. గోపాల్ పూర్ దుర్షేడు నుంచి బెజ్జంకి శ్రీనివాస్ సాయిని శ్రీనివాస్ బెజ్జంకి సంపత్ సాయిని రాజిరెడ్డి సంధినేని కుమారు బెజ్జంకి సత్తయ్య గాజుల ఎల్లమ్మ తోపాటు వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గసికంటి కుమార్ అనంతుల రమేష్ వెలిచాల రాజేందర్రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్ గండి గణేష్ బోనాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### పూర్తిస్థాయిలో ఉపాధి పథకాన్ని పునరుద్ధరించేలా చూస్తాం..

ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి గ్రామంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్ తో కలిసి రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజేందర్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూలీలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి మహాత్మా గాంధీ పేరు పెట్టాలని ఈ మేరకు గ్రామ గ్రామాన తీర్మానం చేసి అందించాలని పిసిసి సూచించిందని తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి తీర్మానం కాపీలను సేకరించినట్లు రాజేందర్రావు పేర్కొన్నారు. రాజేందర్రావును పాలకవర్గం సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేగుర్తి సర్పంచ్ భాషవేణి సరోజన మల్లేష్, బోడకొండ అంజయ్య, మోతే ప్రశాంత్ రెడ్డి, తప్పట్ల, మీసాల శంకర్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి..

కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఉపాధి పథకాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్ రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ మేరకు తీర్మానం చేసిన కాపీలను నమిండ్ల శ్రీనివాసు రాజేందర్రావుకు పంచాయతీ పాలకవర్గ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్రావు మాట్లాడుతూ నాడు రాష్ట్రంలో ఎవరు చేపట్టని విధంగా ధైర్యంగా సాహసంగా కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావుకి దక్కుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మల అంజన్న ఉపసర్పంచ్ గసికంటి కుమారు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో నాట్య నివేదనం








**ముద్ర, కరీంనగర్:**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఘనంగా నాట్య నివేదనం జరిగింది. కరీంనగర్ రాఘవేంద్రనగర్ లోని ఎస్.సీ. ఎన్ కళాక్షేత్రం చిన్నారులు నిశిజ్ఞ, ఆరాధ్య, మణిశాయిజా, సాన్విత, హన్విక, అన న్య, జాన్సీ, అక్షర, శర్వాణి, మహాన్వి, అక్షిత, హర్షిణి వేదికపై తమ నాట్య రూపా లను ప్రదర్శించారు. నాట్య గురువులు కొట్టం వెంకటేశ్వర్లు, చందన అప్పం శిక్షణ పొందిన చిన్నారులు ఆ వేంకటేశ్వరుడి చెంత తమ అద్భుతమైన నాట్య రూపాలను ప్రదర్శించారు. సాంస్కృతిక కళావేదికపై చిన్నారులను సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
27.01.2026 మంగళవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



సినీ చరిత్రలో టాప్ 5వ చిత్రం : పల్ప్ ఫిక్షన్
నాన్-లీనియర్ కథనానికి కొత్త నిర్వచనం. స్టైల్, డైలాగ్స్‌తో కల్ట్ క్లాసిక్‌గా మారింది.


# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడల ఎగిరిన మువ్వన్నెల జెండా









**ముద్ర, తుంగతుర్తి:**

తుంగతుర్తి మండలంలో గణంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషు కుమార్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై క్రాంతి కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ రమేష్ బాబు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ బోయిన లింగయ్య, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపిఓ కృష్ణ, మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం అశోక్ కుమార్, పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ లింగా నాయక్, ఉప కోశాధికారి కార్యాలయంలో ఎస్ టి ఓ లక్ష్మి, గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు రంగారావు, ఏరియా ఆస్పత్రి లో సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ రజిత, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ శ్రీజ, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి రవి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటిపారుదల శాఖ కార్యాలయం) కార్యాలయంలో అజయ్,విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సురేందర్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి సురేష్, రైతు సేవ సహకార సంఘం కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ బడే సాబ్, లైన్స్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు పాలవరపు సంతోష్, పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మండలంలోని వివిధ గ్రామాలలో నీ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులు, మండల కేంద్రంలోని అన్ని గురుకుల పాఠశాల తో పాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు, యువజన సంఘాల కార్యాలయంలో అధ్యక్షులు, తదితరులు త్రివర్ణ పతాకాన్నీ ఎగురవేశారు. ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,వివిధ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చిలుకూరు మండల కేంద్రంలో...**

**చిలుకూరు, ముద్ర:**

మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చిలుకూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లు, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది, చిలుకూరు ఎస్సై, ఆర్ఐ లు, పత్రికా విలేకరులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**కోదాడ పట్టణంలో వేడుకలు**

**ముద్ర, కోదాడ ప్రతినిధి:**

కోదాడ పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ , ప్రయివేటు కార్యాలయాలతో పాటు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడా స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. స్థానిక మహిళామండలి, పబ్లిక్ క్లబ్, ఎమ్మార్వో ఆఫీస్, ఆర్డీవో ఆఫీస్, మున్సిపాలిటీ, ఎంపీడీఓ కార్యాలయాలతోపాటు, పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మహిళామండలి, పబ్లిక్ క్లబ్ లలో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు .

**యాదాద్రి భువనగిరి జిల్లాలో..**

**ముద్ర, భువనగిరి ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలతో పాటు భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ జెండా ఎగరవేశారు. తహసిల్దార్, ఆర్డీవో, మున్సిపాలిటీ, ఎంపీడీఓ కార్యాలయాలతో పాటు, ఎస్పీ కార్యాలయం, పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ లీడర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అర్హులందరికీ పథకాలు అందించడమే లక్ష్యం

- **భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**



ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టరేట్ ఆవరణలో స్థానిక సంస్థల ,రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీసీపీ అక్షాంక్ష్ యాదవ్ తో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎస్పీ అక్షాంష్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, డి.ఆర్.ఓ జయమ్మ ,ఆర్డీఓ లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి ,అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. జిల్లాల్లో అర్హులైన వికలాంగులకు బ్యాటరీ వెహికిల్స్, ల్యాప్ టాప్స్, వీల్ చైర్స్ అందజేశారు. వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ మన రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.






## మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ముద్ర, తుంగతుర్తి:**

స్వచ్ఛభారత్ లో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి సోమవారం స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పబ్లిక్ టాయిలెట్ లేకపోవడం వల్ల వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రయాణికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరితగతిన టాయిలెట్ నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సంకినేని రవీందర్రావు, ఉపసర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు పాల్గొన్నారు



# రాజ్యాంగ మే మన బలం..

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

రాజ్యాంగ మే మన బలం.. ప్రజాస్వామ్యమే మన బాధ్యతని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. సోమవారం భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇటుకల దేవేందర్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నీ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను చదివారు. ఈ కార్యక్రమంలో బండారు రవివర్ధన్, సురుపంగ శివలింగం, ఇటుకల దేవేందర్ మాదిగ, బాణోత్ భాస్కర్ నాయక్, పడిగల ప్రదీప్, మెడి కొటేష్, సురుపంగ సుభాష్, దొడ్డి యాదగిరి, కనుకుంట్ల కొటేష్ ,అందే సాయి, గూడెంకి ప్రమోద్, ఇటుకల మహేందర్, నల్ల కృష్ణ, ఎండీ కరీం, కోళ్ల సుధాకర్, నాగారం శంకర్, ఇంజ మహేష్, లింగం పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

పట్టణంలోని 14వ వార్డు హుస్నాబాద్ లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. యాదవ సంఘం భవనానికి 20 లక్షలు, ముదిరాజ్ భవనానికి 10 లక్షలు కేటాయించామని అన్నారు. డ్రైనేజీ, గ్రంథాలయం, ఓపెన్ జిమ్ము, రోడ్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, పోత్నాక్ ప్రమోద్ కుమార్, తాంగేళ్లపల్లి రవి కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు. కమిటీ హాల్ నిర్మాణం: పట్టణంలోని కుమ్మరి వాడలో రూ. 15 లక్షలతో మంజూరై కమిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే కుంభమ అనిల్ కుమార్ రెడ్డి శుకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హామీపై కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, భువనగిరి పట్టణ అధ్యక్షుడు చిన్నగారి బాలరాజ్, సంఘం జిల్లా నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## కొండం నాగరాజుకు ప్రశంస పత్రం

**ముద్ర, తుర్కపల్లి:**

ఉత్తమ ఫైనాన్షియల్ కౌన్సిలర్, జిల్లా కోఆర్డినేటర్‌గా సేవలందిస్తున్న కొండం నాగరాజుకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొండం నాగరాజు మాట్లాడుతూ..ఈ ప్రశంస పత్రం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. తన సేవలను గుర్తించి నామినేట్ చేసిన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణకు, అవకాశం కల్పించిన సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ అశోక్ కుమార్, స్టేట్ కోఆర్డినేటర్ అశోక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



సినీ చరిత్రలో టాప్ 6వ చిత్రం : ద డార్క్ నైట్

సూపర్ హీరో సిని మాలకు కొత్త ప్రమాణం. హీత్ లెడ్జర్ నటన చరి త్ర లో నిలిచి పోయింది.





# ఘనంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ పతాకం ఆవిష్కరించిన కలెక్టర్ - ఆకట్టుకున్న శకటాలు, అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు





**ముద్ర ప్రతినిధి, మెదక్:** మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం 77వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై ప్రసంగించారు. ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ శాఖల శకటాలు ప్రదర్శించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రశంసా పత్రాలు అందజేశారు. వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా వికలాంగులకు మొపెడ్లు, లాప్ టాప్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాల అమలులో మెదక్ జిల్లా ఎప్పుడు ముందంజలో ఉంటుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 500 రూపాయలకే వంట గ్యాస్, ధాన్యం కొనుగోలు, సన్నాలకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, ఉద్యాన వన, పట్టు పరిశ్రమ శాఖ, విద్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా, అటవీ శాఖ, మత్స్య, సాగు నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ద్వారా సాదిస్తున్న ప్రగతి గురించి వివరించారు.

**కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్..**

సమీకృత కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ నగేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే మనది అత్యంత గొప్ప రాజ్యాంగం అన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలకు కట్టుబడి, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో జీవిస్తూ, ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ భుజంగ రావు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రోహిత్..**

ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు క్యాంపు కార్యాలయం, రాందాస్ చౌరస్తా, ఖిలాపైన జాతీయ జెండా ఆవిష్కరించారు.







ముప్వన్నెల జెండా రంగులో అలంకరించిన ఏడుపాయల వనదుర్గ మాత

- ముద్ర ప్రతినిధి, మెదక్:

## కేసీఆర్ హయాంలోనే పెరిగిన బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లు



**సిద్దిపేట, ముద్ర ప్రతినిధి:** కేసీఆర్ హయాంలోనే బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లు పెరిగినట్లు సిద్దపేట ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం చింతమడక బీసీ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 16 మాత్రమే బీసీ గురుకులాలు ఉండేవాని, కేసీఆర్ వచ్చాక వాటిని 350కు పెంచారన్నారు. బాలికలకు 50 శాతం బీసీ గురుకులాలు ప్రారంభం చేసింది కేసీఆర్ అని గుర్తు చేశారు. అన్ని బీసీ గురుకులాలను కేసీఆర్ ఇంటర్మీడియట్ కు అప్ గ్రేడ్ చేశారన్నారు. 35 బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను కేసీఆర్ తెచ్చారని చెప్పారు. బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.

బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు పొందినవారికి సొంతంగా ఐ ప్యాడ్ కొనిస్తానని హామీ ఇచ్చారు. జహీరాబాద్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదివిన 11 మంది విద్యార్థులు మెడిసిన్ సీట్లు సాధించారని గుర్తు చేశారు. బైపీసీ విద్యార్థులు బాగా చదివి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందితే మీ ఫీజులు తానే చెల్లిస్తానని ప్రకటించారు. వచ్చే ఏడాది లో సిద్దిపేట మెడికల్ కాలేజీలో 280 మెడికల్ సీట్లు కు పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## 6 ఫ్రీజర్ల అందజేత




**ముద్ర ప్రతినిధి మెదక్:** మెదక్ పట్టణ ప్రజల సౌకర్యార్థం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సహకారంతో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ లు 6 ఫ్రీజర్ లను అందజేశారు. ముస్లిం మైనార్టీలకు 2, క్రిస్టియన్ లకు 1, పట్టణంలోని ఇతర కులస్తులందరికీ 3 ఫ్రీజర్లను అందజేశారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మెదక్ మున్సిపల్ కు వైకుంఠ రథం, రెండు ఫ్రీజర్లు అందజేశానని గుర్తు చేశారు. ఫ్రీజర్ లు పాడైపోవడంతో మరమ్మతుకు నోచుకోక మూలన పడ్డాయన్నారు. మెదక్ పట్టణంలో ఎవరైనా చనిపోతే ఫ్రీజర్ దొరకని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో ఫ్రీజర్లు కొరతతో ప్రజల ఇబ్బందులను హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు మంజూరు ఇప్పించారని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు వంజరి జయరాజ్, సోహెల్, ఆర్కే శ్రీనివాస్, జ్యోతి కృష్ణ, నాయకులు సురేందర్ గౌడ్, జుబేర్ అహ్మద్, ఫాజిల్, షాకీర్, షాదీక్, సునీల్, సంతోష్, ఇమాదాద్, ఇస్మాయిల్, శ్రీనివాస్, ఓమర్ ఫరూక్, మధు, అమీర్, కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన ముప్వన్నెల జెండా






**సిద్దిపేట, ముద్ర ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హైమావతి ముఖ్య అతిథిగా హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాక ఆవిష్కరణ చేసి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా ప్రగతి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాధన రశ్మీ పెరుమాళ్ తో కలిసి స్వాతంత్ర సమరయోధులు వెంకటాచారి, పద్మలను సన్మానించారు. ఇబ్రహీం నగర్తె లంగాణ మోడల్ స్కూల్, సిద్దిపేట గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, ఏంసాన్ పల్లి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ చిన్నకోదూరు, జగదేవపూర్ ( కొండపాక) తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, సిద్దిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గృహ నిర్మాణం, విద్యుత్తు, ఆర్టీసీ, రవాణా, వ్యవసాయం, ఉద్యానవనం, గ్రామీణ అభివృద్ధి, సహకార, అటవీ శాఖలు లీడ్ బ్యాంక్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల శకటాల ప్రదర్శనను తిలకించారు. ఉత్తమ సేవలను అందించిన 181 మంది ప్రభుత్వ ఉద్యోగులకు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన విద్యార్థులకు, బహుమతులను పొందిన వైద్య ఆరోగ్య, వ్యవసాయ, అటవీ శాఖ శకటాలకు ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. తదనంతరం పోలీస్, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా, చేనేత, జౌళి, జిల్లా సంక్షేమ శాఖ ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ లు, లీడ్ బ్యాంకు, పౌర సరఫరాలు, సహకార, అగ్రికల్చర్ మార్కెటింగ్, కార్మిక, మిషన్ భగీరథ, ఎస్సీ అభివృద్ధి, రెడ్కో, వైద్య ఆరోగ్యశాఖల ద్వారా ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో, కలెక్టరేట్ అధికారులు, జిల్లాలోని ఆయా లలతశాలలు, కళా శాలల విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకా రులు, జిల్లా ప్రజల తదితరులు పాల్గొన్నారు.




**జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే..**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే హరీశ్ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు.

**తంజీమ్ ఆధ్వర్యంలో..**

సిద్దిపేట తంజీమ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించ్చారు. ఈ సందర్భంగా తంజీమ్ అధ్యక్షుడు అసిఫ్ మాట్లాడుతూ భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశ మన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

**బీజేపీ కార్యాలయంలో...**

స్థానిక బీజేపీ కార్యాలయం లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షడు బైరి శంకర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని విలువైనిచ్చే ఏకైక పార్టీ బీజేపీ అన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ స్పీకర్



**ముద్ర ప్రతినిధి, మెదక్:** జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ లు మల్లిఖార్జున్ గౌడ్, బట్టి జగపతి, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణగౌడ్, లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, వంజరి జయరాజ్, భీమరి కిషోర్, సోహెల్, చంద్రకళ, జ్యోతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి కోసం సహకారిస్తాం




**సిద్దిపేట(తోగుట), ముద్ర ప్రతినిధి:** గ్రామాభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మండలంలోని వెంకట్రావుపేట సర్పంచ్ బండారు కవిత స్వామిగౌడ్ తెలిపారు. 77వ ఘనతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామ పంచాయతీ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన డెస్క్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. డెస్క్ ల ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఇందుకు ముందుకు వొచ్చిన పంచాయతీ కార్యదర్శి రవీందర్ ను ఆమె అభినందించారు. పాఠశాల నుంచి పలు పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమం లో హెచ్ఎంలు నహిమా కౌసర్, వెంకటయ్యలు, ప్రముఖ కవి బండకాడి అంజయ్య గౌడ్, ఉప సర్పంచ్ లచోళ్ల లింగం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
27.01.2026 మంగళవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**సినీ చరిత్రలో టాప్ 7వ చిత్రం : ఫారెస్ట్ గంప్**

సాధారణ మనిషి అసాధారణ ప్రయాణం. జీవితం అంటే ఇదే అని చెప్పిన సినిమా






## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో
# గణతంత్ర దినోత్సవ వేడుకలు

- **ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్**

**ముద్ర, హైదరాబాద్:**

హైదరాబాద్ మీర్ పేటలోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగరేశారు.

ఈ సందర్భంగా దేశాల భూపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ కల్పించిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగానే నేడు మనం ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి చెందుతున్నామని పేర్కొన్నారు. దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడుతూ, దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడుతూ .. దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ప్రతిఫలమే ప్రపంచంలో గర్వించదగ్గ స్థాయికి భారతదేశం చేరిందన్నారు. దేశం అన్ని రంగాల్లో వేగంగా పురోగతి సాధిస్తోందన్నారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, జాతీయ ఉపాధ్యక్షులు గోపీనాథన్ కట్టెకోల, రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల మల్లేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు పి.రాజు గౌడ్, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య, కమ్మరి రమేష్, అరుణ్ సింగ్, సురేందర్, మహేష్, దుష్యంత్ బల్బీర్ సింగ్, కడమంచి రాజశేఖర్, రమేష్, ధనరాజ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాలి

- **కేటీఆర్**
- **తెలంగాణ భవన్ లో జెండావిష్కరణ**
- **హెచ్ సీయూ విద్యార్థులతో రాజ్యాంగ పరిరక్షణ నాటకం**

**ముద్ర, తెలంగాణ బ్యూరో:**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో.. దేశంలో రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి పునరంకితమవుదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. దీనికోసం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతినబూనుదామని కోరారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేటీఆర్ తెలంగాణ భవన్ లో జెండావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించే దిశగా భారతదేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన పండుగ వేళ ఈ రోజు అని అన్నారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూకల్పన చేసిన మహానుభావుల దూరదృష్టిని, వారు మనకు అప్పగించిన విలువలను స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నారు.

**రాజ్యాంగ విలువలపై రేవంత్ సర్కార్ దాడి..**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రదర్శించిన 'రాజ్యాంగ పరిరక్షణ' నాటిక ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్వి ద్యార్థుల ప్రదర్శనను అభినందిస్తూనే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరిగారు. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడే రాహుల్ గాంధీ ఆచరణలో దాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. అంబేద్కర్ నినాదమైన 'బోధించు, సమీకరించు, పోరాడు' అనే స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణను సాధించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తుచేశారు.

**రెండు ప్రభుత్వాలు పోటీ..**

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ రాజ్యాంగ విరుద్ధ చర్యల్లో ఒకరితో ఒకరు పోటీ పడుతున్నాయని ఆరోపించారు. తుక్కుగూడలో రాహుల్ గాంధీ ప్రకటించిన న్యాయ పత్రం కాస్తా నేడు అన్యాయ పత్రంగా మారిందని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామన్న రాహుల్ గాంధీ వెనకే ఫిరాయింపుదారులు ఉండటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులను సైతం ఉగ్రవాదుల్లా అరెస్టు చేస్తున్నారని, కోదాడలో దళితుడైన కర్ర రాజేష్ లాకప్ డెత్‌కు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. దళితుడు ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్నా, రాష్ట్రంలో దళితుడి లాకప్ డెత్‌పై సీఎం కానీ, స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కానీ స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'గద్దెలు కూల్చండి' అంటూ ప్రజలను రెచ్చగొడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని బొంద పెట్టడంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు ఏమాత్రం తేడా లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసే నాయకుడు సరైన వాడు కాకపోతే ఫలితం శూన్యమని నాడు అంబేద్కర్ చెప్పిన మాటలు ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సరిగ్గా సరిపోతాయని విశ్లేషించారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక కళ్లు తెరిపించేలా ఉందని కొనియాడారు.



**మేనిఫెస్టోను గాలికి వదిలేసిన కాంగ్రెస్..**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. అధికారంలోకి రావడానికి ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలకు ఇచ్చిన భరోసాను నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు.

# హార్వర్డ్ యూనివర్సిటీలో శిక్షణ తరగతులకు సీఎం రేవంత్

**ముద్ర, కేంబ్రిడ్జ్:**

అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన కెనెడీ స్కూల్‌లో (కేంబ్రిడ్జ్, మసాచుసెట్స్) ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం (స్థానిక కాలమానం ప్రకారం) హాజరయ్యారు. తొలి రోజు పరిచయ కార్యక్రమాలతో పాటు 21వ శతాబ్దంలో నాయకత్వం కోర్సులో భాగంగా "అధికార విశ్లేషణ.. నాయకత్వం" అంశంపై తొలి సెషన్ ప్రారంభమైంది. సోమవారం ఉదయం 7 గంటల నుంచే తరగతులు ప్రారంభమయ్యాయి. ఇందులో కేస్ అనాలిసిస్, వివిధ అంశాలపై తరగతులు, కన్సల్టేటివ్ గ్రూప్ వర్క్ వంటి కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం ఆరు గంటల వరకు (స్థానిక కాలమానం ప్రకారం) తరగతులు కొనసాగనున్నాయి. మరోవైపు బోస్టన్ ప్రాంతమంతా తీవ్ర శీతాకాల అత్యవసర పరిస్థితులు నెలకొన్నాయి. భారీ మంచు తుఫాను (ఫెర్న్) కారణంగా రెండు అడుగులకుపైగా (సుమారు 24 ఇంచులు) మంచు కురిసినట్లు సమాచారం. ఉష్ణోగ్రతలు మైనస్ 20 డిగ్రీల సెల్సియస్‌కు దిగువకు పడిపోయాయి.





## ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎంపీకి నోటీసులు

**ముద్ర, తెలంగాణ బ్యూరో:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు హాజరు కావాలని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ జోగినపల్లి సంతోష్ కుమార్ కు సిట్ అధికారులు 160 CRPC కింద నోటీస్ ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్ లోని సిట్ కార్యాలయానికి రావాలని సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసు కు సంబంధించిన విచారణ లో భాగంగా విచారణకు పిలుస్తున్నట్టు నోటీసులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంతోష్ కీ లకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావును సిట్ విచారించింది.

# బీజేపీ టార్గెట్ ఈసారి మిస్ అవ్వదు?

**ముద్ర, తెలంగాణ బ్యూరో:**

2026లో ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల్లో బీజేపీకి అత్యంత కీలకమైన రాష్ట్రం పశ్చిమ బెంగాల్. 2021లో బీజేపీ కేవలం 76 సీట్ల వద్దనే ఆగిపోయింది. ఆ ఎన్నికల్లో బీజేపీ తీవ్రంగా పోరాడింది. సీఎం మమతా బెనర్జీని ఓడించింది. కానీ ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సీట్లు సాధించలేదు. 15 ఏళ్లుగా బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతోంది. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముస్లిం ఓటర్లకు అండగా ఉంటూ హిందువులకు దూరంగా ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ఇదే మంచి అవకాశంగా భావిస్తోంది. జేపీ నడ్డా నేతృత్వంలో వ్యూహం రూపొందించారు.

**బెంగాల్ నేతలతో కీలక సమావేశం..**

ఈ క్రమంలో జేపీ నడ్డా బెంగాల్ కీలక సమావేశం నిర్వహించారు. విభేదాలు తొలగించే ప్రయత్నం చేశారు. కీలక బాధ్యతలు అప్పగించారు. ప్రతి నియోజకవర్గానికి ఎంపీ లేదా సీనియర్ నాయకుడిని నియమించింది. బీజేపీ అధికారంలోకి వస్తే ఆయుష్మాన్ భారత్, జీ రామ్‌జీ అమలవుతాయనే అంశాన్ని బెంగాల్ ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నడ్డా మార్గదర్శకత్వంలో వచ్చిన మరో కీలకం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూలో బీజేపీ ఓట్లు తొలగకుండా చూశారు. గత సంవత్సరం నవంబర్ 24న బీజేపీ మొత్తం రాష్ట్రాన్ని ఐదు కీలక జోన్లుగా విభజించింది. ప్రతీ జోన్‌కు ఒక సంఘటన కార్యదర్శిని నియమించింది. వీరు స్థానిక నాయకులను కలుపుకుని విస్తృతంగా తిరుగుతూ పనిచేస్తున్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కీలకంగా పనిచేసిన పవన్ రాణాకు బెంగాల్‌లో కీలక బాధ్యతలు అప్పగించారు.

**బీజేపీ వ్యూహాలు..**

ప్రతీ నియోజకవర్గానికి ఎంపీ లేదా సీనియర్ నాయకుడిని నియమించారు. రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా చేసి, ప్రతి జోన్‌కు సంఘటన కార్యదర్శి నియమించారు. ఢిల్లీ ఎన్నికల హీరో పవన్ రాణాను బెంగాల్‌లో బాధ్యతలు ఇచ్చారు. కోల్‌కతా, దక్షిణ బెంగాల్ (24 పర్గణాలు)లో సీట్లు పెంచాలని లక్ష్యం. 15 ఏళ్ల అధికారంలో మమతా ప్రభుత్వం ముస్లిం ఓట్లపై ఆధారపడి హిందువులను కంగోరు చేసిందని ఆరోపణ. విలేజ్ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఓటర్లను ఆకర్షిస్తోంది.

**బెంగాల్‌లోనే గెలుపు అవకాశాలు..**

ముఖ్యంగా బీజేపీ దృష్టి కోల్‌కతా, దక్షిణ బెంగాల్‌పై ఎక్కువగా ఉంది. నార్త్, సౌత్ 24 పరగణాల్లో 64 సీట్లు ఉంటాయి. 2016లో బీజేపీ కేవలం ఒక సీటు, 2021 ఐదు సీట్లు గెలిచింది. ఇక్కడ సీట్లు పెంచాలని బీజేపీ భావిస్తోంది. కోల్‌కతా మెట్రోపాలిటన్ ఏరియాల్లో 2016, 2021లో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేదు. ఈ ఏరియాను కూడా ప్రత్యేకంగా పనిచేస్తోంది.



తృణమూల్ కాంగ్రెస్ కూడా ఓటర్లను ఆకట్టుకునేందుకు విలేజ్ వలంటీర్ వ్యవస్థను అమలు చేస్తోంది. వెల్ఫేర్ కమిటీ పేరుతో వెయ్యి మందిని నియమించింది. దానిని అధిగమించి బీజేపీ అధికారంలోకి రావాలని భావిస్తోంది.

కేరళ, తమిళనాడులో బీజేపీకి బాగా టఫ్ పోటీ ఉంటుంది. అస్సాం, పుదుచ్చేరీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. మళ్లీ గెలిచే అవకాశం ఉంది. అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్న ఏకైక రాష్ట్రం పశ్చిమబెంగాల్. అందుకే ఫలితాలను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నిస్తోంది. 24 పర్గణాలు, కోల్‌కతాలో సీట్లు పెరిగితే అధికార మార్పు సాధ్యమే. తృణమూల్ వెల్ఫేర్ ప్లాన్లు సవాలు, కానీ బీజేపీ కేంద్ర పథకాల ప్రచారంతో ఆధిపత్యం స్థాపించవచ్చు. ఇది 2026 ఎన్నికల్లో బీజేపీకి కీలక విజయానికి దారితీస్తుంది.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో
# 100 అడుగుల ఎత్తులో పార్టీ జెండా ఆవిష్కరణ

**ముద్ర, మంగళగిరి:**

టీడీపీ కేంద్ర కార్యాలయ ఆవరణలో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపే విధంగా మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సోమవారం అత్యాధునిక ఎలక్ట్రానిక్ పద్ధతిలో 100 అడుగుల భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ భారీ జెండాను అత్యాధునిక సాంకేతికతతో రిమోట్ సహాయంతో ఆవిష్కరించేలా ప్రత్యేకంగా రూపొందించారు. పల్లా శ్రీనివాసరావు రిమోట్ నొక్కగానే జెండా ఆవిష్కృతం కావడంతో కార్యాలయ ఆవరణ అంతా పండుగ వాతావరణం నెలకొంది. జెండా ఆవిష్కరణ అనంతరం నేతలందరూ కలిసి భక్తిశ్రద్ధలతో మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించారు. అనంతరం కార్యకర్తలు పెద్ద ఎత్తున చంద్రబాబు. లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్ పర్సన్ పీతల సుజాత, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, నేతలు పర్చూరి కృష్ణ, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# క్యాన్సర్ సేవలు మరింత మెరుగుపడాలి

- **మాజీ మంత్రి హరీష్ రావు**

**సిద్దిపేట, ముద్ర ప్రతినిధి:**

సిద్దిపేట ఆస్పత్రిలో క్యాన్సర్ సేవలు మరింత మెరుగుపడాలని మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశించారు. సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కాన్సర్ ఆస్పత్రిలోని ఐసీయూలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో తాను ఏర్పాటు చేసిన భోజనం రోజు పెడుతున్నారా, వసతులు మంచిగున్నాయా అని రోగులను అడిగారు. మందులు బయటకు రాయొద్దని, మందులు ఆసుపత్రి లో అందుబాటులో ఉంచాలని డాక్టర్లకు సూచించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లోనే ఒక్కో మిషన్ కు రూ. 12 లక్షలు విలువైన పరికరాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఒక్కో పెషేంట్ కు రోజుకి రూ.50 వేలు ఖర్చు లేకుండా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. క్యాన్సర్ ఆస్పత్రిలో మెరుగైన సేవలు అందించాలన్నారు. అందులో పని చేసే వారికి మూడు నెలలు గా జీతాలు రావడం లేదన్నారు. జిల్లా వైద్యాధికారితో మాట్లాడి వెంటనే వారి జీతాలు చెల్లించాలని కోరారు.

# కాంగ్రెస్ జిల్లాల పర్యటన

**ముద్ర, తెలంగాణ బ్యూరో:**

పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ లు ఈ నెల 28 నుంచి 31 వరకు జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేసి, మహాత్మాగాంధీ పేరును తొలగించిన అంశంలో ఏఐసీసీ పిలుపు మేరకు పోరాటం చేసేందుకు పీసీసీ సన్నాద్ధమైంది. గ్రామ సభలు పెట్టి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడనున్నారు. నియోజక వర్గాల్లో ఒక గ్రామ సభ లో పాల్గొననున్నారు. ఉదయం ఒక గ్రామంలో, సాయంత్రం మరో గ్రామంలో సభ నిర్వహిస్తారు. జాతీయ ఉపాధిహామీ చట్టం జాబ్ కార్డ్ హోల్డర్లతో సమావేశంతో పాటు సహ పంక్తి భోజనం చేయనున్నారు. 28న మెదక్, మానకొండురు, 29న వేములవాడ, ఎల్లారెడ్డిలో పర్యటించనున్నారు. 30న మేడారం సమ్మక్క, సారలమ్మ దర్శనం చేసుకొని సాయంత్రం ఆలేరు నియోజకవర్గంలో గ్రామ సభ నిర్వహిస్తారు. 31న నకిరేకల్, ఇబ్రహీం పట్నం నియోజక వర్గాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నారు.



సినీ చరిత్రలో టాప్
8వ చిత్రం : ఫైట్ క్లబ్
Fight Club
సమాజంపై ఘాటైన ప్రశ్నలు వేసిన చిత్రం. యువత ఆలోచనలను కుదిపేసిన కథనం.



# ఎక్సైజ్ పోలీసులకు త్వరలోనే ఆయుధాలు

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను సహించం
- గంజాయి స్మగ్లర్లను ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ఎదుర్కొంది
- సౌమ్య కుటుంబానికి అండగా ఉంటాం

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**



ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఇకపై స్మగ్లర్లకు ధీటైన సమాధానం చెప్పేలా ఎక్సైజ్ అధికారులకు త్వరలోనే ఆయుధాలు ఇస్తామని ప్రకటించారు. నిజామాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించి స్మగ్లర్ల దాడిలో గాయపడి.. హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను మంత్రి సోమవారం పరామర్శించారు. ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని సౌమ్య కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో జరిగిన ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే వైద్యులు, సౌమ్య కుటుంబ సభ్యులు, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వెంటనే హైదరాబాద్‌కు తరలించాలని సూచించినట్లు గుర్తుకు చేశారు. కానిస్టేబుల్ సౌమ్యకు చికిత్స కొనసాగుతోందదన్న మంత్రి ఆమె కిడ్నీని వైద్యులు తొలగించారన్నారు. మరో కిడ్నీకి డయాలసిస్ జరుగుతోందని చెప్పారు. సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సౌమ్య చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారని చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం వేట కొనసాగుతుందని వెల్లడించారు. ఇలాంటి సంఘనలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు త్వరగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణ, అక్రమ రవాణా, అమ్మకాలు, వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా నిఘా పెంచి, దాడులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

**2,457 మందిపై ఎఫ్ఐఆర్‌లు..**

ఎక్సైజ్ శాఖ పరిధిలో ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 1,354 కేసులు నమోదు చేసి 2,457 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు మంత్రి జూపల్లి వెల్లడించారు. 5,196 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోనే 110 మందిపై 70 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి తెలిపారు. కొన్ని సందర్భాల్లో గంజాయి,ఇతర మాదకద్రవ్యాల సరఫరా ముఠాలు ఎక్సైజ్ అధికారులపై దాడులకు పాల్పడుతున్నాయని, దీనిని అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖకు కూడా ఆయుధాలు అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ అంశం పరిశీలనలో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. సౌమ్య ఆరోగ్య పరిస్థితి, ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం వారి వెంట నిలబడుతుందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి వెంట ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ ఖురేషి, నిజామాబాద్, మెదక్ జిల్లాల డిప్యూటీ కమిషనర్లు సోమిరెడ్డి, హరికిషన్ పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జీవో 252కి సవరణలు..

- జర్నలిస్టులకు కీలక మార్పులు
- డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్లలో మహిళలకు తప్పనిసరిగా 33% కేటాయింపు.
- మీడియా కార్డు స్థానంలో 'అక్రిడిటేషన్' పేరిటే కార్డు జారీ నిర్ణయం.
- అధిక సర్క్యులేషన్ పత్రికలకు జనాభా ప్రాతిపదికన అదనపు అక్రిడిటేషన్ అవకాశం.
- స్పోర్ట్స్, కల్చరల్, ఫిలిం విభాగాల జర్నలిస్టులకు అదనపు అక్రిడిటేషన్లు.
- రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధి, డెస్క్ జర్నలిస్టుకు చోటు.

**ముద్ర, హైదరాబాద్ :**




అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. అక్రిడిటేషన్ జీవో నంబర్ 252లో సవరణలు చేస్తూ, జీవో ఆర్టీ నంబర్ 103 ద్వారా కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, కోటాలు, కమిటీ నిర్మాణంలో మార్పులు చేశారు. మహిళా జర్నలిస్టులకు ప్రాధాన్యం కల్పించడంతోపాటు, వివిధ విభాగాల్లో పని చేసే జర్నలిస్టులకు అదనపు అవకాశాలు కల్పించారు. ఈ సవరణలతో మీడియా రంగంలో సమానత్వం, ప్రతినిధిత్వం పెరగనుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ముఖ్యంగా మహిళా జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, స్పోర్ట్స్,సాంస్కృతికసినీ విభాగాల్లో పనిచేసే వారికి లబ్ధి చేకూరనుంది.

**ప్రధాన సవరణలు :**

డెస్క్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల్లో తప్పనిసరిగా మహిళలకు 33 శాతం కేటాయించాలి.

డెస్క్ జర్నలిస్టులకు ఇస్తామన్న మీడియా కార్డు స్థానంలో 'అక్రిడిటేషన్ కార్డు'నే జారీ చేయాలి.

2.5 లక్షల సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు మండల స్థాయిలో 1.5 లక్షల జనాభా ఉంటే అదనంగా ఒక అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి.

2.5 లక్షల సర్క్యులేషన్ ఉన్న పత్రికల్లో క్రీడలు, సాంస్కృతిక, సినిమా విభాగాల్లో పనిచేసే జర్నలిస్టులకు అదనపు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి.

75,001 నుంచి 2.5 లక్షల సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు రాష్ట్ర స్థాయిలో స్పోర్ట్స్, కల్చరల్, ఫిలిం విభాగాల్లో పనిచేసేవారికి అదనపు అక్రిడిటేషన్లు కల్పించాలి.

'ఉర్దూ బిగ్ డైలీ' అనే పదానికి బదులు 'ఉర్దూ దినపత్రిక'గా మార్పు చేశారు.

రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి ఒక ప్రతినిధి, అలాగే పెద్ద దినపత్రికలో పనిచేసే ఒక డెస్క్ జర్నలిస్టుకు సభ్యత్వం కల్పించారు.



# లగ్జరీ కార్ల ధరలకు బ్రేక్..

- ఐరోపా దిగుమతులపై టారిఫ్‌లకు భారీ తగ్గింపు
- భారత్-ఐరోపా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి తుది దశ
- ఆటో రంగానికి ఊతమిచ్చే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

**ముద్ర, బిజినెస్ న్యూస్:**

భారత్ ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్) త్వరలో ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చర్చల దశలో ఉన్న ఈ ఒప్పందంలో లగ్జరీ కార్లపై సుంకాల తగ్గింపుకు సంబంధించిన కీలక ప్రతిపాదనలు ఉన్నట్లు సమాచారం. ఐరోపా యూనియన్ నుంచి దిగుమతి అయ్యే ఖరీదైన కార్లపై ప్రస్తుతం విధిస్తున్న 110 శాతం టారిఫ్‌లను 40 శాతానికి తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తోంది. రూ. 15 వేల యూరోలకంటే అధిక ధర ఉన్న కార్లకు ఈ వెసులుబాటు కల్పించనున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. రానున్న రోజుల్లో ఈ సుంకాలను మరింత తగ్గించే అవకాశాలూ ఉన్నాయని పేర్కొన్నాయి. ఈ నిర్ణయం అమలైతే వోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి ఐరోపా కంపెనీలకు భారత మార్కెట్‌లో వాణిజ్యం మరింత సులభం కానుంది. అయితే ఈ కథనాలపై భారత వాణిజ్య శాఖ, యూరోపియన్ యూనియన్ కమిషన్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. భారత్‌తో ట్రేడ్ డీల్‌ను ఉద్దేశించి ఇటీవల ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ''ఈ ఒప్పందం దిశగా ఇంకా చాలా పని మిగిలి ఉంది. మేము చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా ముందుకు సాగుతున్నాం. కొందరు దీనిని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా పిలుస్తారు. దీని ద్వారా కోట్లాది మందికి వస్తువులు, సేవల ఎగుమతి-దిగుమతులు మరింత సులభమవుతాయి. ఇది ప్రపంచ స్థూల జాతీయోత్పత్తిలో 25 శాతానికి సమానం'' అని దావోస్ వేదికగా ఆమె తెలిపారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఉర్సులా వాన్ డెర్ లేయెన్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలోనే ట్రేడ్ డీల్ ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రాజకీయ 'రింగ్ మాస్టర్'.. ఎవరీ సృజన్ రెడ్డి?

- గులాబీ తోటలో 'కీ' ప్లేయర్.. హస్తం గూటిలో 'పవర్' ఫుల్!
- అటు మామ.. ఇటు బావ.. రెండు ప్రభుత్వాల్లోనూ ఆయనే 'రాజ'మార్గం!
- రాష్ట్ర రాజకీయాల్లో వివాదాలన్నీ ఆయన చుట్టే



**ముద్ర, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత చర్చనీయాంశంగా మారిన పేరు సూదిని సృజన్ రెడ్డి. ఫోన్ ట్యాపింగ్, సింగరేణి బొగ్గు స్కాంలతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ... ఈ రెండు వివాదాల కేంద్రబిందువుగా ఆయన పేరు వినిపిస్తోంది. అధికారంలో ఎవరు ఉన్నా తన ప్రభావాన్ని కొనసాగించే వ్యక్తిగా సృజన్ రెడ్డి రాజకీయ వర్గాల్లో గుర్తింపు పొందారు. బీఆర్ఎస్ హయాంలో కీలక కాంట్రాక్టులు దక్కించుకున్నారని ఆరోపణలు ఎదుర్కొన్న సృజన్ రెడ్డి, ప్రభుత్వం మారిన తర్వాత కూడా అదే స్థాయిలో హవా కొనసాగిస్తున్నారని ప్రతిపక్షం విమర్శిస్తోంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఆయన గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరింత దగ్గరగా ఉన్నారని కౌంటర్ ఇస్తోంది. దీంతో "రెండు పార్టీలకూ ఒకే ఆయుధం"గా సృజన్ రెడ్డి మారారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బంధుత్వాల పరంగా కూడా ఆయన పేరు హాట్ టాపిక్. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి అల్లుడిగా, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి దూరపు బంధువుగా ఉండటం ఆయన చుట్టూ వివాదాలను మరింత పెంచుతోంది. ఇదే అంశాన్ని బీఆర్ఎస్, సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలకు అస్త్రంగా మార్చుకుంటోంది.ఇక ఢిల్లీ లిక్కర్ స్కాంలోనూ సృజన్ రెడ్డి పేరు వెలుగులోకి రావడం ఆయన ఇమేజ్‌ను మరింత వివాదాస్పదంగా మార్చింది. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టుల వంటి భారీ పనులు దక్కాయని ఆరోపణలు ఉండగా, ఇప్పుడు సింగరేణి కాంట్రాక్టుల పేరుతో మళ్లీ రాజకీయ తుపాను రేగుతోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇంతటి ఆరోపణల మధ్య కూడా సృజన్ రెడ్డి ఇప్పటి వరకు బహిరంగంగా స్పందించలేదు. దీంతో "వ్యాపారం.. రాజకీయాల మధ్య వారధి ఎవరు?" అన్న ప్రశ్న మరింత బలపడుతోంది. మొత్తంగా తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం సృజన్ రెడ్డి పేరు లేకుండా ఏ చర్చా పూర్తి కావడం లేదు.



# అసంపూర్తి ప్రాజెక్టుల పూర్తిపై దృష్టి

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- నేడు రెండు రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

**ముద్ర, మల్కాజిగిరి :**

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మేడ్చల్ సమీపంలోని గిర్మాపురం వద్ద నిర్మించిన బ్రిడ్జి పనులు పూర్తయ్యాయని, మరో రెండు రోజుల్లో ప్రజలకు అంకితం చేస్తామని చెప్పారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టే రైల్వే ప్రాజెక్టులు సమన్వయ లోపంతో నత్తనడకన సాగాయని, భూసేకరణ సమస్యల కారణంగా అనేక పనులు దశాబ్దాల పాటు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 1993లో బొల్లారం వద్ద ఫ్లైఓవర్ మంజూరు అయినప్పటికీ 30 ఏళ్లుగా పూర్తి కాలేదని, వాజ్‌పేయి నగర్‌లో శిలాఫలకాలు వేసినా పనులు ప్రారంభం కాలేదన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైల్వే ప్రాజెక్టులకు వేగం పెరిగిందని, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి బ్రిడ్జి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గతంలో గౌడవెల్లి వద్ద మంజూరైన బ్రిడ్జి ట్రాన్స్‌ఫార్మర్లు షిఫ్ట్ కాక, నిధుల కొరతతో ఆలస్యమైందని, ప్రస్తుతం ఆ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ఏడాది లోపు పలు అండర్ బ్రిడ్జిల పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని స్పష్టం చేశారు. గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి వద్ద ఫోర్‌లేన్ అండర్ బ్రిడ్జిలను 2026 నాటికి పూర్తిచేస్తామని, గుండ్లపోచంపల్లి, తుర్కపల్లి, జనప్రియ, మచ్చ బొల్లారం, లయోలా కాలేజ్, ఓల్డ్ ఆల్వాల్ ప్రాంతాల్లో రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిలకు త్వరలో భూమిపూజలు నిర్వహిస్తామని తెలిపారు. షాఫిల్‌గూడా, వాజ్‌పేయి నగర్, వినాయక నగర్, ఉప్పరగూడ, ఆనంద్‌బాగ్ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అండర్‌పాసులను పూర్తిచేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. నేడు ఉదయం 11గంటలకు షాఫిల్‌గూడా, వాజ్‌పేయి నగర్ వద్ద రెండు రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.

# పేటలో భారీ మొత్తంలో నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

- రూ. కోటి విలువ ఉంటుందని అంచనా
- వివరాలు వెల్లడించిన ఎస్పీ డాక్టర్ వినీత్

**ముద్ర, నారాయణపేట ప్రతినిధి :**



నారాయణపేట జిల్లాలో భారీ మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ. ఒక కోటి ఉంటుందని అంచనా వేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తెలిపారు. ఈమేరకు ఆయన నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కొత్తపల్లి మండలం భూనేడు గ్రామానికి చెందిన వి.బాలకృష్ణ నాయుడు, శశివర్ధన్ నాయుడు కర్ణాటక నుంచి తక్కువ ధరకు విత్తనాలను తెచ్చుకుని, జిల్లాలోని రైతులకు అధిక ధరలకు హెచ్‌టీ నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. నిందితులపై గతంలో కూడా కేసులు నమోదు కాగా, అవి కోర్టు పరిధిలో కొనసాగుతున్నాయని తెలిపారు. రైతులు ప్యాకింగ్ లేని విత్తనాలను కొనుగోలు చేయవద్దని, గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనాలని ఆయన సూచించారు. నకిలీ విత్తనాల పట్టివేతలో కృషి చేసిన పోలీసు అధికారులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, సీఐలు శివశంకర్, సైదులు, ఎస్ఐలు విజయ్ కుమార్, రాముడు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో సాంకేతికతతో ఉద్యోగులపై పని భారం తగ్గించాలి

- టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఏడాదిగా 2026
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**ముద్ర, అమరావతి :**

పాలనలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించి క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారం తగ్గించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సమర్థత లోపించిన చోట శిక్షణ ఇచ్చి, నిరంతర పర్యవేక్షణతో ఫలితాలు సాధించాలని సూచించారు. సాంకేతికతతో గవర్నెన్స్‌లో ఉన్న అనేక సమస్యలు పరిష్కరించవచ్చని, ఉద్యోగులు, అధికారులు విస్తృత స్థాయిలో టెక్నాలజీ వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. 2026 సంవత్సరాన్ని 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా మారుస్తామని పేర్కొంటూ, ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ (ఏఐ) పాత్ర మరింత పెరగాలని స్పష్టం చేశారు. ఏఐ వినియోగంతో ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై మరింత దృష్టి సారిస్తామని తెలిపారు. 'మన మిత్ర - వాట్సాప్ గవర్నెన్స్' ద్వారా ప్రస్తుతం 878 ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
27.01.2026 మంగళవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



సినీ చరిత్రలో టాప్ 9వ చిత్రం : ఇన్ సెప్షన్

కలలు–వాస్తవం మధ్య సరిహద్దును చెరిపేసింది. కాన్సెప్ట్ ఆధారిత సినిమాలకు మైలురాయి.




# టీ20 వరల్డ్‌కప్‌కు ముందే ప్రత్యర్థులను భయపెడుతోన్న టీమిండియా

ముద్ర, న్యూ ఢిల్లీ

గువాహటిలో న్యూజిలాండ్‌పై భారత్ సాధించిన విజయం కేవలం మరో మ్యాచ్ గెలుపుగా మాత్రమే చూడలేం. ఇది టీ20 వరల్డ్‌కప్‌కు ముందు టీమిండియా పంపిన గట్టి హెచ్చరిక. 154 పరుగుల లక్ష్యాన్ని పది ఓవర్లలోనే ముగించడం, అది కూడా అంతర్జాతీయ స్థాయి బౌలింగ్ లైనప్‌పై సాధించడం భారత టీ20 దిశ ఎంత దూకుడుగా మారిందో స్పష్టంగా చూపిస్తోంది. ఈ మ్యాచ్ ఫలితం కన్నా, ఇందులో కనిపించిన ఆటతీరు భవిష్యత్‌కు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

**దూకుడే గుర్తింపు.. రిస్క్ అంటే భయం లేదు**

గత కొన్నేళ్లుగా టీ20ల్లో భారత్ మీద ప్రధాన విమర్శ ఒకటే - పవర్‌ప్లేలో వేగం తక్కువగా ఉండటం. అయితే గువాహటి మ్యాచ్‌లో ఆ విమర్శకు తావే లేకుండా చేసింది. తొలి బంతికే వికెట్ పడినా, ఆ తర్వాత ఒక్కసారిగా గేర్ మార్చిన బ్యాటింగ్ భారత ఆలోచనల్లో వచ్చిన మార్పును ప్రతిబింబించింది. ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ తొలి ఓవర్లలోనే ‘లక్ష్యం చిన్నదే’ అన్న భావనను బలంగా నాటారు. రిస్క్ తీసుకోవడంలో ఏమాత్రం వెనుకాడకపోవడమే ఈ విజయానికి మూలం.

**అభిషేక్ శర్మ – రేపటి ఓపెనింగ్ ముఖచిత్రం**

అభిషేక్ శర్మ ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌కే కాదు, మొత్తం సిరీస్‌కే హైలైట్. 20 బంతుల్లో 68 పరుగులు చేయడం ఒక గణాంకం మాత్రమే. కానీ అతడు ఎంచుకున్న షాట్లు, బౌలర్లపై చూపిన ఆధిపత్యం చూస్తే ఇది పక్కా ప్రణాళికతో కూడిన దాడి అనిపించింది. ఆఫ్ సైడ్, లెగ్ సైడ్ అన్న తేడా లేకుండా స్ట్రైక్ చేయగల సామర్థ్యం అతడిని ప్రత్యేకంగా నిలబెడుతోంది. యువరాజ్ సింగ్ శిక్షణలో పెరిగిన ఈ బ్యాటర్ ఇప్పుడు భారత టీ20 ఓపెనింగ్‌లో శాశ్వత పరిష్కారంగా మారుతున్నాడు.

**సూర్యకుమార్ యాదవ్ – దూకుడుకు నాయకత్వం**

ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ మరోసారి తన పాత్రను గుర్తు చేశాడు. బ్యాటర్‌గా మాత్రమే కాకుండా కెప్టెన్‌గా కూడా దూకుడు ఆటకు అతడే దిశానిర్దేశం చేస్తున్నాడు. ఇషాన్ అవుట్ అయిన తర్వాత ఒక్క క్షణం కూడా వేగం తగ్గకుండా బ్యాటింగ్ కొనసాగించడమే కాదు, మ్యాచ్‌ను త్వరగా ముగించాలనే ఉద్దేశంతో ఆడాడు. ‘మ్యాచ్‌ను నియంత్రించాలి’ అనే సంప్రదాయ ఆలోచనలకంటే, ‘మ్యాచ్‌ను క్షణాల్లో ముగించాలి’ అన్న కొత్త ఆలోచనకు సూర్య ప్రతీకగా మారాడు.

**బౌలింగ్‌లో కట్టుదిట్టతే పునాది**

భారత బ్యాటింగ్ ఎంత వేగంగా మ్యాచ్‌ను ముగించినా, ఈ విజయానికి అసలు పునాది బౌలింగ్. కివీస్‌ను 153 పరుగులకే పరిమితం చేయడంలో బుమ్రా, బిష్ణోయ్, హార్దిక్ కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా బుమ్రా కొత్త బంతితోనూ, డెత్ ఓవర్లలోనూ చూపిన నియంత్రణ టీ20ల్లో భారత బౌలింగ్ ఎంత బలంగా మారిందో చెప్పకనే చెబుతోంది. మధ్య ఓవర్లలో బిష్ణోయ్ బ్రేక్‌లు ఇవ్వడం వల్లే న్యూజిలాండ్ పెద్ద స్కోరు దిశగా వెళ్లలేకపోయింది.



**గణాంకాల వెనుక దాగిన సందేశం**

పది ఓవర్లలోనే లక్ష్యాన్ని చేధించడం భారత టీ20 చరిత్రలోనే అరుదైన ఘట్టం. పవర్‌ప్లేలో 94 పరుగులు చేయడం, 14 బంతుల్లో హాఫ్ సెంచరీ వంటి రికార్డులు ఒక్కో మ్యాచ్ ఫలితంగా కనిపించినా, ఇవి జట్టు వ్యూహంలో వచ్చిన మార్పుకు సూచికలు. ‘ముందు నిలబడి ఆడి చూద్దాం’ అనే ఆలోచన నుంచి ‘ముందే మ్యాచ్ ముగించేద్దాం’ అనే దశకు భారత్ చేరుకుంది.

**వరల్డ్‌కప్‌కు ముందే స్పష్టత**

ఈ మ్యాచ్ తర్వాత టీమిండియాకు ఒక స్పష్టత వచ్చింది - టీ20ల్లో తమ బలమేంటో తెలిసిపోయింది. ఓపెనింగ్‌లో దూకుడు, మిడిల్‌లో సూర్యలాంటి గేమ్ ఛేంజర్, చివర్లో బుమ్రా వంటి మ్యాచ్ విన్నర్ ఉండటం భారత్‌కు అదనపు బలం. ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నా, గువాహటి మ్యాచ్ టీ20 వరల్డ్‌కప్‌కు ముందు భారత జట్టు మానసిక ఆధిక్యతను ప్రత్యర్థులకు స్పష్టంగా చూపించింది. మొత్తానికి ఇది కేవలం 3-0తో సిరీస్ గెలుపు కథ కాదు. టీమిండియా టీ20 క్రికెట్‌లో కొత్త దశలోకి అడుగుపెట్టింది.



# పాకిస్తాన్ భయపడింది..

- **బంగ్లాదేశ్ లా ఝులక్ ఇద్దామని వెనకడుగు..**
- **టీ20 ప్రపంచ కప్ కు జట్టు ప్రకటనతో పీచేముడ్**

ముద్ర, న్యూ ఢిల్లీ

టీ20 ప్రపంచకప్-2026పై పాకిస్థాన్ వైఖరి గందరగోళంగా మారింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా టోర్నీని బహిష్కరిస్తామంటూ గతంలో హెచ్చరించిన పాకిస్థాన్ చివరకు తమ జట్టును ప్రకటించింది. అయితే టోర్నీలో పాల్గొనాలా? వద్దా? అన్న తుది నిర్ణయం ప్రభుత్వమే తీసుకుంటుందని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వీ స్పష్టం చేశారు.

బంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ ద్వంద్వ ప్రమాణాలు అవలంబించిందని పాక్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. భద్రతా కారణాలతో వేదికల మార్పు కోరిన బంగ్లాదేశ్‌కు నిరాకరణ, అదే సమయంలో భారత్‌కు ప్రత్యేక సడలింపులు ఇవ్వడం అన్యాయమని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ టోర్నీలో పాల్గొన్నా ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్‌ను బహిష్కరించే ఆలోచనలో ఉందని సమాచారం. ఇక టీ20 వరల్డ్ కప్ 2026 లో పాక్ మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించనున్న విషయం తెలిసిందే. టోర్నీపై పీసీబీ మూడు ఆప్షన్లను పరిశీలిస్తోంది. అన్ని మ్యాచ్‌ల్లో నల్ల బ్యాండ్‌లు ధరించడం, భారత్‌తో మ్యాచ్‌కు దూరంగా ఉండడం, లేదా సాధించే ప్రతి విజయాన్ని బంగ్లాదేశ్‌కు అంకితం చేయడం. మొత్తానికి, రాజకీయాలు ,క్రీడల మేళవింపుతో పాకిస్థాన్ నిర్ణయం ఇంకా సస్పెన్స్‌గానే కొనసాగుతోంది.

# ఏం ఆడుతున్నావ్ రా బై



- **పరుగుల వరద పారిస్తున్నా... అభిషేక్ శర్మ ఆట తీరుపై యువీ సరదా సెటైర్**

ముద్ర, న్యూ ఢిల్లీ

ఎడమచేతి బ్యాటర్, అటాకింగ్ మైండ్‌సెట్, బంతి ఎక్కడ పడినా బౌండరీ దిశగానే పంపించాలనే ఆలోచన - ఇవన్నీ కలిసిన ఆటగాడే అభిషేక్ శర్మ. బౌలర్ ఎవరు, మైదానం ఏది అన్నది అతని బ్యాటింగ్‌లో పెద్దగా తేడా చూపించదు. బ్యాట్ పట్టుకుని క్రీజ్‌లోకి అడుగుపెట్టగానే విధ్వంసం మొదలవుతుంది. అందుకే క్రికెట్ విశ్లేషకులు అతడిని ప్రేమగా ‘అభి సిక్సర్ శర్మ’ అని పిలుస్తుంటారు. అతని ఆటతీరు చూస్తే ‘మాస్ బ్యాటింగ్’ అంటే ఇదే అనిపించేలా ఉంటుంది.

టీమిండియాలోకి అడుగుపెట్టిన నాటి నుంచి అభిషేక్ శర్మ పొట్టి ఫార్మాట్‌లో తనదైన ముద్ర వేస్తూనే ఉన్నాడు. ముఖ్యంగా టీ20ల్లో కొత్త కొత్త రికార్డులు సృష్టిస్తూ, ప్రత్యర్థి బౌలర్లకు నిద్ర లేకుండా చేస్తున్నాడు. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో అయితే అతడి బ్యాటింగ్ మరింత ఉగ్రరూపం దాల్చింది. రెండో టీ20లో డకౌట్ అయినప్పటికీ, తొలి మరియు మూడో మ్యాచ్‌ల్లో అర్ధసెంచరీలు సాధించి టీ20 ప్రపంచకప్ ముందు భారత బ్యాటింగ్ బలాన్ని చాటిచెప్పాడు.

గువాహటి వేదికగా జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. అతి తక్కువ సమయంలో అర్ధసెంచరీ సాధించిన బ్యాటర్ల జాబితాలో తన పేరును మరింత బలంగా ముద్ర వేసాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతడు ఎంత ప్రమాదకరమైన బ్యాటర్ అనే విషయం మరోసారి ప్రపంచానికి తెలిసింది. సహజంగానే ఈ ప్రదర్శనపై ప్రశంసల జల్లు కురిసింది.

అయితే అభిషేక్ ఆటతీరుపై అతని గురువు, మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ మాత్రం కాస్త సరదా ధోరణిలో స్పందించాడు. 2007 టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ కేవలం 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి చరిత్ర సృష్టించాడు. ఆ రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. న్యూజిలాండ్ మ్యాచ్‌లో అభిషేక్ ఆ రికార్డును బ్రేక్ చేస్తాడని అభిమానులు భావించినా, అతడు రెండు బంతుల తేడాతో ఆ ఘనతను చేజార్చుకున్నాడు. దీనిపై యువరాజ్, “నా రికార్డును ఇంకా బ్రేక్ చేయలేకపోయావు” అంటూ అభిషేక్‌ను సరదాగా ఆటపట్టించాడు. అదే సమయంలో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడావంటూ తన శిష్యుడిని ప్రశంసించాడు.

యువరాజ్ సింగ్ మార్గదర్శకత్వంలోనే అభిషేక్ శర్మ ఈ స్థాయికి ఎదిగాడనడంలో సందేహం లేదు. కరోనా వంటి క్లిష్ట సమయంలోనూ బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను వదలకుండా శ్రమించడమే అతడిని ఈ స్థాయికి తీసుకొచ్చింది. క్రికెట్‌పై అతనికి ఉన్న అపారమైన ప్రేమ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం... ఇవన్నీ కలిసి అభిషేక్ శర్మను భారత టీ20 జట్టులో కీలక ఆటగాడిగా మార్చాయి. రాబోయే రోజుల్లో అతడు మరిన్ని రికార్డులను బద్దలు కొట్టే అవకాశం ఉందన్న నమ్మకం అభిమానుల్లో బలంగా ఉంది.

# విమర్శలకు బుమ్రా బంతితోనే సమాధానం



ముద్ర, న్యూ ఢిల్లీ

గువాహటిలో కివీస్‌పై విజయంలో కీలక పాత్ర.. దశాబ్దపు అంతర్జాతీయ ప్రయాణంపై భావోద్వేగ స్పందన

గువాహటి వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. కివీస్ జట్టును 8 వికెట్ల తేడాతో ఓడించి, ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ సొంతం చేసుకుంది. ఈ విజయానికి ప్రధాన కారణంగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు. తన అద్భుతమైన బౌలింగ్‌తో న్యూజిలాండ్ బ్యాటర్లను కట్టడి చేసిన బుమ్రా, మూడు కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్ గమనాన్ని భారత్ వైపుకు తిప్పాడు.

బుమ్రా వేసిన స్పెల్ మొత్తం కివీస్ బ్యాటర్లకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. అతడి యార్కర్లు, వేరియేషన్లు, లైన్ అండ్ లెంగ్త్‌కు ప్రత్యర్థి బ్యాటర్లు సమాధానం చెప్పలేకపోయారు. ఫలితంగా మూడు వికెట్లు తీసిన బుమ్రాకు ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’ అవార్డు కూడా దక్కింది. అనుభవం, నియంత్రణ, ఒత్తిడిలోనూ చల్లగా ఆడే స్వభావం... ఇవన్నీ బుమ్రా బౌలింగ్‌లో మరోసారి కనిపించాయి.

మ్యాచ్ అనంతరం మాట్లాడిన బుమ్రా తన అంతర్జాతీయ కెరీర్‌పై భావోద్వేగంగా స్పందించాడు. “అంతర్జాతీయ క్రికెట్‌లో పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం నిజంగా గర్వంగా ఉంది. చిన్నప్పుడు భారత్ తరపున ఒక్క మ్యాచ్ అయినా ఆడాలని కలలు కనేవాడిని. కానీ ఇప్పుడు దశాబ్ద కాలంగా దేశం కోసం ఆడుతుండటం గొప్ప అనుభూతిని ఇస్తోంది” అని చెప్పాడు. తాను ఆల్‌రౌండర్ కాదని, పూర్తిగా ఫాస్ట్ బౌలర్ మాత్రమేనని పేర్కొన్న బుమ్రా, గాయాలు, విమర్శలు అన్నింటినీ దాటుకుని ఈ స్థాయికి చేరుకున్నానని చెప్పాడు.

తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన విమర్శలను గుర్తు చేసుకుంటూ, “నేను క్రికెట్ ఆడటం మొదలుపెట్టిన రోజుల్లో నా బౌలింగ్ యాక్షన్ చూసి ఆరు నెలలు కూడా కొనసాగలేనని చాలామంది అన్నారు. కానీ ఈ రోజు పదేళ్లుగా భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నానంటే గర్వంగా ఉంది. ఇది నా కెరీర్‌లో గొప్ప మైలురాయి. ఈ ప్రయాణం ఇంకా కొనసాగుతుందని ఆశిస్తున్నా” అని అన్నాడు.

మ్యాచ్‌లో తన బౌలింగ్ వ్యూహంపై కూడా బుమ్రా వివరించాడు. “నేను బౌలింగ్ చేయడానికి ముందు హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్య ఎలా బౌలింగ్ చేశారో గమనించాను. పిచ్ ఎలా స్పందిస్తుందో అర్థం చేసుకున్నాను. నేను బౌలింగ్‌కు వచ్చినప్పుడు బంతి కాస్త పాతబడింది. వైట్ బాల్ ఎక్కువ సేపు స్వింగ్ అవ్వదు. అందుకే పిచ్ పరిస్థితులకు తగ్గట్లు బౌలింగ్ చేయాలని ప్రయత్నించాను. అది ఫలితం ఇచ్చింది” అని చెప్పాడు.

జట్టు అవసరాలే తనకు ముఖ్యమని స్పష్టం చేసిన బుమ్రా, “కొత్త బంతితో అయినా, పాత బంతితో అయినా, మ్యాచ్ ప్రారంభంలో అయినా చివరిలో అయినా బౌలింగ్ చేయమంటే నేను సిద్ధంగా ఉంటాను. ఆసియా కప్‌లో కూడా భిన్నమైన పరిస్థితుల్లో బౌలింగ్ చేశాను. జట్టు అవసరాలకు తగ్గట్లు ఆడటం నాకు ముఖ్యమైంది” అని పేర్కొన్నాడు.

# తిలక్ వర్మ ఔట్.. శ్రేయాస్ అయ్యర్ ఇన్

- **న్యూజిలాండ్‌తో సిరీస్‌లో భారత జట్టు ముందుచూపు నిర్ణయం**

ముద్ర, న్యూ ఢిల్లీ

న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత జట్టు దూకుడుగా సాగుతోంది. ఇప్పటికే తొలి రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించి 2-0 ఆధిక్యంలో ఉన్న భారత్, సిరీస్‌పై పట్టు బిగించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో జట్టు కూర్పుపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్‌ను సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లకూ కొనసాగించాలని ప్రకటించింది.

గాయంతో బాధపడుతున్న తిలక్ వర్మ ఇంకా పూర్తి స్థాయి మ్యాచ్ ఫిట్‌నెస్‌ను పొందకపోవడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం. తొలి మూడు మ్యాచ్‌లకు తిలక్ స్థానంలో జట్టులోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్, ఇప్పుడు చివరి రెండు మ్యాచ్‌లకూ జట్టుతోనే కొనసాగనున్నారు. ప్రస్తుతం తిలక్ వర్మ బెంగళూరులోని బీసీసీఐ ఎక్సలెన్స్ సెంటర్‌లో రికవరీ దశలో ఉన్నాడు. శిక్షణ ప్రారంభించినప్పటికీ, పోటీ మ్యాచ్ ఆడే స్థాయికి చేరేందుకు ఇంకా సమయం అవసరమని వైద్యులు సూచించారు.

ఈ విషయమై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ, “తిలక్ వర్మ నెట్స్‌లో ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. అయితే పూర్తి మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించడానికి మరికొంత కాలం పడుతుంది. అందుకే న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండడు” అని స్పష్టం చేశారు. జట్టు అవసరాలను దృష్టిలో పెట్టుకొని శ్రేయాస్ అయ్యర్‌ను కొనసాగించాలని పురుషుల సెలక్షన్ కమిటీ సిఫార్సు చేసిందని ఆయన తెలిపారు.

తిలక్ వర్మ తిరిగి జట్టుతో కలిసే సమయంపైనా బీసీసీఐ స్పష్టత ఇచ్చింది. ఫిబ్రవరి 3 తర్వాత ముంబైలో భారత జట్టుతో తిలక్ చేరనున్నట్లు వెల్లడించింది. ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 వార్మప్ మ్యాచ్‌లకు ముందు అతను జట్టులో చేరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగానే తిలక్ ఫిట్‌నెస్‌పై ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం లేదని బీసీసీఐ స్పష్టం చేసింది.

మరోవైపు, శ్రేయాస్ అయ్యర్‌కు ఇది తన స్థానం నిరూపించుకునే అవకాశంగా మారింది. వన్డేల్లో భారత జట్టు వైస్ కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, గత మూడేళ్లుగా టీ20 ఫార్మాట్‌లో అతనికి పెద్దగా అవకాశాలు రాలేదు. డిసెంబర్ 2023 తర్వాత అతను ఒక్క టీ20 అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడలేదు. ప్రస్తుతం జరుగుతున్న సిరీస్‌లో ఇప్పటివరకు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోకపోయినా, జట్టుతో పాటు కొనసాగుతూ అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు.

ప్రస్తుత భారత టీ20 జట్టులో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా ఉన్నాడు. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్ తదితరులు జట్టులో ఉన్నారు. మిగిలిన మ్యాచ్‌ల్లో భారత్ తన విజయ పరంపరను కొనసాగిస్తుందా అన్నది ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తిగా మారింది.





సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
27.01.2026 మంగళవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



## సినీ చరిత్రలో టాప్ 10వ చిత్రం : సెవన్ సమురాయ్

ప్రపంచ సినిమాపై జపాన్ ముద్ర వేసిన చిత్రం. యాక్షన్, కథనానికి ఆదర్శంగా నిలిచింది.





# దక్ష... అందాలతో వేస్తోంది శిక్ష

దక్ష నాగర్కర్ ఇప్పుడు దక్షిణాది సినీ ప్రపంచంలో హాట్ టాక్‌గా మారుతోంది. తాజా ఫోటో గ్యాలరీలో ఆమె ఎలిగెన్స్‌తో పాటు మోడ్రన్ గ్లామ్‌ను హద్దులు దాటకుండా, కానీ చూపు తిప్పకోలేని ఆకర్షణతో ప్రదర్శించింది. ట్రెండీ అవుట్‌ఫిట్స్‌లో ఆమె పోజులు, ఎక్స్‌ప్రెషన్స్ యువతను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

సినీ పరంగా 'హుషారు'తో గుర్తింపు తెచ్చుకున్న దక్ష, 'జాంబీ రెడ్డి', 'రవణాసుర' వంటి చిత్రాలతో తన పరిధిని విస్తరించింది. గ్లామర్‌కు తోడు నటనకు స్కోప్ ఉన్న పాత్రలను ఎంచుకుంటూ, కొత్త తెలుగు–తమిళ సినిమాలతో ముందుకెళ్తున్న ఆమె, కొత్త తరం స్టైల్ ఐకాన్‌గా దూసుకుపోతోంది.

# అనిల్ రావిపూడికి మెగా గిఫ్ట్



వరుస విజయాలతో దూసుకెళ్తున్న దర్శకుడు అనిల్ రావిపూడికి చిరంజీవి నుంచి ప్రత్యేక బహుమతి అందింది. ఈ సంక్రాంతికి చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కిన మన శంకరవరప్రసాద్‌గారు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసి రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలవడంతో దర్శకుడికి చిరంజీవి అల్ట్రా ప్రీమియర్ రేంజ్ రోవర్ స్పోర్ట్ కారును కానుకగా ఇచ్చారు. సినిమా విజయం ఇచ్చిన ఆనందాన్ని ఈ గిఫ్ట్ మరింత పెంచిందని అనిల్ సన్నిహితులు చెబుతున్నారు.

# రవితేజ ఇరుముడి.. ఫస్ట్ లుక్ నే ఇలా ఉంటే..?

ఫస్ట్‌లుక్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో ఆసక్తి నెలకొంది. పోస్టర్‌లో రవితేజ అయ్యప్ప మాలధారణలో దర్శనమివ్వడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. భక్తి భావనతో పాటు కథలో బలమైన భావోద్వేగాలు ఉంటాయన్న సంకేతాలను ఈ లుక్ ఇస్తోంది. సాధారణంగా మాస్ పాత్రలతో ప్రేక్షకులను అలరించే రవితేజ, ఈసారి భిన్నమైన కోణంలో కనిపించనున్నారన్న అంచనాలు పెరుగుతున్నాయి.

ఈ సందర్భంగా రవితేజ స్పందిస్తూ... "కొన్ని కథలు మన జీవితంలో సరైన సమయంలోనే మన దగ్గరకు వస్తాయి. 'ఇరుముడి' అలాంటి కథ. ఈ ప్రయాణంలో భాగమవడం నాకు ఆనందంగా ఉంది. కొత్త అనుభవంతో ముందుకు సాగుతున్నాను" అని తెలిపారు. ఆయన మాటల్లోనే ఈ చిత్రం తనకు ప్రత్యేకమనే భావన స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. కథానాయికగా ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, సంగీతాన్ని జీవీ ప్రకాశ్ అందిస్తున్నారు. టెక్నికల్‌గా కూడా సినిమాకు బలమైన బృందం ఉండటంతో అంచనాలు మరింత పెరుగుతున్నాయి.

రవితేజ కెరీర్‌లో ఇది 77వ చిత్రంగా నిలవనుంది. భక్తి, కథానిక, భావోద్వేగాల సమ్మేళనంగా రూపొందుతున్న 'ఇరుముడి' ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందనే నమ్మకాన్ని ఫస్ట్‌లుక్ కలిగిస్తోంది. విడుదల తేదీపై ఇంకా స్పష్టత రాకపోయినా, టైటిల్‌తోనే ఆసక్తి రేపిన ఈ సినిమా రాబోయే రోజుల్లో మరిన్ని విశేషాలతో ముందుకు రానుంది.





# దేవియానా.. ఆ ఓర చూపులతోనే చంపేస్తా

ప్రముఖ నటి దేవియాని శర్మ సముద్ర తీరంలోని రాళ్ల మధ్య దిగిన ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఆమె ధరించిన రంగురంగుల చారల స్విమ్‌సూట్ ఆమె స్టైల్‌ను మరింత ఎలివేట్ చేస్తోంది. బోల్డ్‌నెస్‌తో పాటు ఎలిగాన్స్‌ను మేళవించి ఆమె ఇచ్చిన పోజులు కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. కలర్‌ఫుల్ స్విమ్‌సూట్‌కు జతగా దేవియాని ధరించిన గోల్డ్ ఇయర్ రింగ్స్, చేతికి ఉన్న బ్యాంగిల్స్ ఆమె లుక్‌కు రాజసాన్ని అద్దాయి. స్ట్రెయిట్ హెయిర్, సింపుల్ మేకప్‌తో ఆమె తన సహజమైన అందాన్ని చాటుకుంది.'రొమాంటిక్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమై, 'సేవ్ ది టైగర్స్', 'సైతాన్' వంటి వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ, ప్రస్తుతం తన గ్లామర్ పవర్‌తో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# రణబలి.. ఇదీ దేవరకొండ ఊచకోత

**బ్రిటీష్ పాలనపై తిరుగుబాటు చేసిన యోధుడి కథ**

'టాక్సీవాలా'తో హిట్ కాంబినేషన్‌గా నిలిచారు హీరో విజయ్ దేవరకొండ - డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ . ఈ కాంబోలో మరో సినిమా ఖరారైన సంగతి తెలిసిందే. గణతంత్ర దినోత్సవం సందర్భంగా టైటిల్‌ని ప్రకటించారు. ఈ మేరకు వీడియోను పంచుకున్నారు. ఈ పవర్‌ఫుల్ మూవీ టైటిల్: రణబాలి . ఇది విజయ్‌కు 14వ సినిమా కావడంతో ఇప్పటి వరకూ VD14 వర్కింగ్ టైటిల్‌గా ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన కథతో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాలో రష్మిక హీరోయిన్.






# సర్దానా.. అందాలతో చంపేనా?

యువ నటి రోజ్ సర్దానా తన గ్లామర్ మరియు నటనతో ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఇటీవల ఆమె షేర్ చేసిన చీరకట్టు మరియు మోడ్రన్ ఫొటోషూట్‌లు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. మినిమల్ మేకప్, సింపుల్ ఆభరణాలతో ఆమె చూపుతున్న హొయలు ఫ్యాషన్ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.

మరోవైపు, రోజ్ తన సినీ కెరీర్‌లో ఒక భారీ అవకాశాన్ని దక్కించుకున్నారు. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ 'భూల్ భూలయ్యా 3' లో ఆమె కీలక పాత్ర పోషించినట్లు సమాచారం.సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్స్‌తో రోజ్ సర్దానా నెట్టింట వైరల్‌గా మారారు. ఆమె స్టైలిష్ ఫోటోలపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.కార్తీక్ ఆర్యన్ హీరోగా తెరకెక్కిన 'భూల్ భూలయ్యా 3'లో రోజ్ నటించారు. ఇందులో ఆమె తృప్తి దిమ్రి కి సోదరిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది.విద్యాబాలన్, మాధురీ దీక్షిత్ వంటి దిగ్గజ నటీమణులతో కలిసి నటించడం రోజ్ కెరీర్‌కు పెద్ద ప్లస్ కానుంది.'కుండలి భాగ్య' వంటి పాపులర్ సీరియల్స్ ద్వారా గుర్తింపు పొందిన రోజ్, ఇప్పుడు వెండితెరపై తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.ఈ సినిమా విజయవంతమైతే, రోజ్ సర్దానా మరిన్ని పెద్ద ప్రాజెక్టులతో బిజీ అయ్యే అవకాశం ఉంది

# డిఫరెంట్ లుక్‌లో మనోజ్... 'డేవిడ్ రెడ్డి' పోస్టర్ విడుదల




మంచు మనోజ్ మరోసారి పూర్తిగా భిన్నమైన అవతారంలో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ చిత్రం 'డేవిడ్ రెడ్డి' నుంచి తాజాగా ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదలైంది. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మనోజ్ లుక్ ఇప్పటివరకు చేసిన పాత్రలకు పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం. పోస్టర్ విడుదలైన వెంటనే సినిమా మీద ఆసక్తి పెరిగింది.

ఈ ఫస్ట్‌లుక్‌ను స్వయంగా పంచుకున్న మనోజ్... "నాలోని మరో కొత్త కోణాన్ని బయటకు తీసే పాత్ర ఇది. అత్యంత క్రూరమైనది, క్షమించని స్వభావం కలిగిన క్యారెక్టర్" అంటూ వ్యాఖ్యానించారు. ఆయన మాటలతోనే ఈ పాత్ర తీవ్రత, కథలోని డార్క్ షేడ్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి.

'డేవిడ్ రెడ్డి' కథ స్వాతంత్ర్యానికి ముందరి కాలానికి చెందినదిగా తెలుస్తోంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడి నేపథ్యంతో ఈ సినిమా సాగనుందని సమాచారం. అయితే ఇందులో చూపించబోయే హీరో పాత్ర పూర్తిగా కల్పితమైనదని దర్శకుడు ఇప్పటికే స్పష్టం చేశారు. కథా పరిధి 1897 నుంచి 1922 మధ్యకాలాన్ని స్పృశించనుందని తెలిపారు. ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా 'వార్ డాగ్' అనే భారీ బైక్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. దాదాపు 700 కిలోల బరువు ఉన్న ఈ బైక్ సినిమాలో కీలకంగా కనిపించనుందని చిత్రబృందం చెబుతోంది. టెక్నికల్ అంశాలతో పాటు యాక్షన్ సన్నివేశాలకు ఇది అదనపు బలం ఇవ్వనుందని అంచనా. ఈ సినిమాలో మనోజ్‌కు జోడీగా కోలీవుడ్ చిత్రం 'ప్రిన్స్' ద్వారా గుర్తింపు పొందిన మరియా నటిస్తున్నారు. పీరియాడికల్ నేపథ్యం, శక్తివంతమైన పాత్ర, డిఫరెంట్ లుక్‌తో 'డేవిడ్ రెడ్డి' మనోజ్ కెరీర్‌లో ప్రత్యేక చిత్రంగా నిలవనుందన్న అంచనాలు ఇప్పటికే మొదలయ్యాయి.

Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad-500013.
Published at H. No. 6-3-569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad-500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email: mudradaily@gmail.com